వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 28, ఫిబ్రవరి 2026 16 పేజీలు



### ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే
## ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారు...



2లో



# లెక్కలు చెప్పకపోతే కుర్చీ ఖాళీ!

### గెలిచినా ఓడినా...లెక్కలు చెప్పాల్సిందే

ఉమ్మడి జిల్లాలో ఇటీవల ముగిసిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులపై ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమైంది. ఎన్నికల ఖర్చుల లెక్కలను నిర్దిష్ట గడువులోగా సమర్పించని అభ్యర్థులపై అనర్హత వేటు తప్పదని అధికారులు స్పష్టం చేశారు. గెలిచిన అభ్యర్థులు కూడా ఖర్చు వివరాలు సమర్పించకపోతే వారి పదవులు రద్దయ్యే ప్రమాదం నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండలాల్లోని గ్రామపంచాయతీల పరిధిలో ఎన్నికలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేశారు.

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

### గడువు దాటితే వేటే..

*గెలిచిన వారికి పదవి పోయే ప్రమాదం..*

*నిర్లక్ష్యం వహిస్తే అసలుకే మోసం*

*గడువు ముగుస్తున్న ఎన్నికల్లో పోటీ చేసి లెక్కలు చూపని అభ్యర్థులు*

*ఖర్చుల లెక్కలు సమర్పించని అభ్యర్థులపై అనర్హత ఖడ్గం*

*ఉమ్మడి జిల్లాలో వేలాది అభ్యర్థులకు ఎన్నికల సంఘం అల్టిమేటం*

2 లో



2లో

### వరంగల్ కేంద్రంగా
## రుద్రమ వి.01 రాకెట్ లాంచ్

**కుడా సహకారంతో ఏటిడిఆర్ఎల్ ఆధ్వర్యంలో వినూత్న ప్రయోగం.. నేడు భద్రకాళి సాక్షిగా నింగిలోకి**

వరంగల్ సిటి ఫిబ్రవరి27 ప్రభాతవార్త జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎడ్యుకేషనల్ మోడల్ రాకెట్ ప్రయోగానికి ఓరుగల్లు వేదిక అయ్యింది. వరంగల్ నగరంలోని భద్రకాళి చెరువులో రుద్రమ వి.0.1 అనే మోడల్ రాకెట్ ప్రయోగం జరుగబోతోంది. ఈ తరహా ప్రయోగం రాష్ట్రంలో ఇదే మొదటి సారి కావడం గమనార్హం. వరంగల్ కు చెందిన యువ శాస్త్రవేత్త ఏటిడిఆర్ఎల్ వ్యవస్థాపకుడు, ఇస్రో రిజిస్టర్డ్ స్పేస్ ట్యూటర్డ్ శశాంక్ భూపతి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5గంటలకు ఈ మోడల్ రాకెట్ ప్రయోగం జరుగబోతోంది.

# మల్హర్‌లో వైన్స్ షాపులు రెండు...
## శాఖలు మాత్రం ఎన్నెన్నో...!




2లో

**వైన్స్‌లో దొరకని మందు బెల్టులో తప్పకుండా దొరుకుతుంది... మద్యం ప్రియుల జేబులకు చిల్లులు .. చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ**

మలహార్ రావు, ప్రభాతవార్త : మండల కేంద్రమైన తాడిచర్ల మరియు కొయ్యూరు గ్రామాలలో ప్రభుత్వం మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ నేపథ్యం కలిగిన మారుమూల ప్రాంతం కావడంతో మద్యం షాపులు దక్కించుకున్న యాజమాన్యాలు తాము ఆడిందే ఆటగా దందా కొనసాగిస్తున్నారు. మండలంలోని రెండు మద్యం దుకాణాలకు అనుబంధంగా పది ఇండ్లకు ఒకటి చొప్పున పల్లె పల్లెకు, గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. బెల్టు షాపుల గిరాకీ పెంచడంలో భాగంగా షాపుల నిర్వాహకులు తమ వద్దకు వచ్చే ప్రజలు కోరుకునే బ్రాండ్స్ లేకుండా జాగ్రత్త పడుతున్నారు.

# మల్హార్‌లో వైన్స్ షాపులు రెండు...

**శాఖలు మాత్రం ఎన్నెన్నో...!**

**వైన్స్‌లో దొరకని మందు బెల్టులో తప్పకుండా దొరుకుతుంది...**

**మద్యం ప్రియుల జేబులకు చిల్లులు**

**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ**

**మలహార్ రావు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తాడిచర్ల మరియు కొయ్యూరు గ్రామాలలో ప్రభుత్వం మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ నేపథ్యం కలిగిన మారుమూల ప్రాంతం కావడంతో మద్యం షాపులు దక్కించుకున్న యాజమాన్యాలు తాము ఆడిందే ఆటగా దందా కొనసాగిస్తున్నారు.

### బెల్ట్ షాపుల దంపు...

మండలంలోని రెండు మద్యం దుకాణాలకు అనుబంధంగా పది ఇండ్లకు ఒకటి చొప్పున పల్లె పల్లెకు, గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. బెల్టు షాపుల గిరాకీ పెంచడంలో భాగంగా షాపుల నిర్వాహకులు తమ వద్దకు వచ్చే ప్రజలు కోరుకునే బ్రాండ్స్ లేకుండా జాగ్రత్త పడుతున్నారు.

### వైన్స్‌లో నో స్టాక్...

బెల్టులో ఫుల్ రేట్దీంతో గత్యంతరం లేక మద్యం ప్రియులు తమకు నచ్చిన బ్రాండ్ల కోసం బెల్ట్ షాపుల వైపు వెళ్లవలసిన పరిస్థితి వస్తుంది. దీంతో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. అర్థ రాత్రి సైతం మంచి నీళ్లు దొరకవేమో కానీ మద్యం మాత్రం ఫుల్ కాస్ట్లీ గా దొరుకుతుంది.

### క్వార్టర్‌పై రూ.40... బీరు పై రూ.40 అదనపు బాట...

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు సేవించే కొన్ని బ్రాండ్లకు చెందిన మద్యం వైన్స్‌లో విక్రయించకుండా బెల్టు షాపులతో సామాన్య మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. ఒక్కో క్వార్టర్ పై రూ.40, బీరు పై 40 రూపాయల అదనపు బాదుడుతో మద్యం ప్రియుల నడ్డి విరుస్తున్నారు.

### ప్రసిద్ధ బ్రాండ్లు... బెల్టుల్లో అధిక ధరలు...

గ్రామీణ ప్రాంతాల్లో ఐబి, ఓసి, రాయల్ స్టాగ్, కింగ్ ఫిషర్ బీర్లను మద్యం ప్రియులు ఎక్కువగా ఇష్టపడుతారు. బ్రాండీ షాప్‌లో కింగ్ ఫిషర్ లైట్ బీరు




180 రూపాయలు ఉండగా బెల్ట్ షాపుల్లో 220 రూపాయలకు (రూ.40 అదనం), రాయల్ స్టాగ్ క్వార్టర్ రూ.220 ఉండగా బెల్టులో రూ.260 అమ్ముతున్నారు.

### మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ...!

ఇలా ప్రతి బ్రాండ్ మీద ఒక్కో బాటిల్‌కు రూ.40 చొప్పున అదనంగా అమ్ముతూ మందుబాబుల జేబుకు చిల్లులు వేస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసైగల్లోనే జరుగుతుందనేది నగ్నసత్యం. పట్టించుకోవలసిన అధికారులే ప్రేక్షక పాత్రలో ఉండడంతో దోపిడీ వ్యవస్థ మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.

### సిండికేట్ దందా... ప్రజల ఆవేదన....

మద్యం దళారులు సిండికేట్ దందాలో ఆరితేరి పోగ మద్యం ప్రియులు లబోదిబోమంటున్నారు. బ్రాండీ షాపులో దొరకని బ్రాండ్ బెల్ట్ షాపుల్లో యదేచ్ఛగా అమ్ముతున్నారంటే సిండికేట్ దందా మూడు బీర్లు, ఆరు క్వార్టర్లుగా ఎంతలా విరజిల్లుతుందో చెప్పనక్కరలేదు.

### ప్రజల డిమాండ్లు...

ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి అధిక రేట్లకు విక్రయిస్తున్న బెల్టు షాపులపై కొరడా జులిపించాలని, వారికి ఆధారం పోస్తున్న బ్రాండీ షాపులపై చర్యలు తీసుకోవాలని, సామాన్యులకు అందు బాటులో అన్ని బ్రాండ్లు అందేలా చూడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# లెక్కలు చెప్పకపోతే కుర్చీ ఖాళీ!

**గెలిచినా ఓడినా...లెక్కలు చెప్పాల్సిందే**

**గడువు దాటితే వేటే.. గెలిచిన వారికి పదవి పోయే ప్రమాదం..**

**నిర్లక్ష్యం వహిస్తే అసలుకే మోసం**

**గడువు ముగుస్తున్న ఎన్నికల్లో పోటీ చేసి లెక్కలు చూపని అభ్యర్థులు**

**ఉమ్మడిజిల్లాలో గ్రామపంచాయతీల్లో, వార్డు స్థానాలకు, మున్సిపాలిటీల్లో, వార్డు స్థానాలకు ముగిసిన పోలింగ్**

**ఖర్చుల లెక్కలు సమర్పించని అభ్యర్థులపై అనర్హత ఖడ్గం**

**ఉమ్మడిజిల్లాలో వేలాది అభ్యర్థులకు ఎన్నికల సంఘం అల్టిమేటం**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** ఉమ్మడి జిల్లాలో ఇటీవల ముగిసిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులపై ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమైంది. ఎన్నికల ఖర్చుల లెక్కలను నిర్దిష్ట గడువులోగా సమర్పించని అభ్యర్థులపై అనర్హత వేటు తప్పదని అధికారులు స్పష్టం చేశారు. గెలిచిన అభ్యర్థులు కూడా ఖర్చు వివరాలు సమర్పించకపోతే వారి పదవులు రద్దయ్యే ప్రమాదం నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండలాల్లోని గ్రామపంచాయతీల పరిధిలో వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేశారు. అలాగే మున్సిపాలిటీల్లో వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చుల పూర్తి వివరాలను నమోదు చేసి అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. వాస్తవంగా ఎన్నికల ఫలితాలు వెలువడనాటి నుంచి 45 రోజుల్లోపు పోటీ చేసిన అభ్యర్థులందరూ ఎన్నికల ఖర్చుల వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాల్సిన అవసరం ఉంది. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు నిర్దిష్ట గడువు లోపు ఎన్నికల ఖర్చుల వివరాలను సమర్పించకపోవడంతో ఉమ్మడి జిల్లాలో అనేకమంది తమ పదవులను కోల్పోయిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఇదిలా ఉండగా పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థుల పదవులను కోల్పోవడంతో పాటు వచ్చే ఆరేళ్లలోపు ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల సంఘం నిబంధనలను విధించింది. దీంతో అనేకమంది ఆశావాహులు పోటీ చేయలేని పరిస్థితి నెలకొన్న పరిస్థితులు అనేకం ఉన్నాయి.

### గడువు ముగింపు దశలో.. పెరుగుతున్న టెన్షన్...

ఫలితాలు ప్రకటించిన తేదీ నుంచి నిర్దిష్ట గడువులోగా ఖర్చు లెక్కలు సమర్పించాల్సి ఉండగా, ఇంకా అనేక మంది అభ్యర్థులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. గడువు దాటితే ఎన్నికల చట్టం ప్రకారం అనర్హత ప్రకటించడం, పదవి నుంచి తొలగించడం, భవిష్యత్ ఎన్నికల్లో పోటీకి నిషేధం విధించడం వంటి చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

### గెలిచినా నిబంధనలు పాటించాల్సిందే...

ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు కూడా ఖర్చుల లెక్కలు సమర్పించకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఖర్చుల లెక్కలు సమర్పించని అభ్యర్థుల జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. దీంతో గెలిచిన ప్రజాప్రతినిధుల్లో ఆందోళన నెలకొంది.

### పారదర్శకతకే ఖర్చు లెక్కల విధానం...

ఎన్నికల్లో అధిక ఖర్చులు, అక్రమ లావాదేవీలను అరికట్టేందుకు ఎన్నికల ఖర్చు లెక్కలు సమర్పించడం తప్పనిసరి చేశారు. ప్రతి ఖర్చుకు సంబంధించిన రసీదులు, వివరాలను నమోదు చేసి సంబంధిత ఎంపీడీఓ లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది.

### అప్రమత్తం కాకపోతే రాజకీయ భవిష్యత్ ప్రమాదంలో...

ఉమ్మడి జిల్లాలో వేలాది మంది అభ్యర్థులు పోటీ చేసిన నేపథ్యంలో, గడువు ముగియకముందే ఖర్చు లెక్కలు సమర్పించాలని అధికారులు పునరుద్ఘాటిస్తున్నారు. నిర్లక్ష్యం వహించిన అభ్యర్థులు తమ రాజకీయ భవిష్యత్‌ను తామే ప్రమాదంలోకి నెట్టుకున్నట్టేనని హెచ్చరిస్తు న్నారు. గెలుపు ఆనందం కాపాడుకోవాలంటే ఖర్చుల లెక్కలు చెప్పడం తప్పనిసరి అని ఎన్నికల సంఘం స్పష్టం చేస్తోంది.



# ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారు...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంగం ఆధ్వర్యంలో సిబ్బందికి ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది నిరంతరం ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తుంటారని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా రక్తపోటు, షుగర్, హీమో గ్లోబిన్, బరువు, తదితర సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా ఆరోగ్య సమస్యల ను ప్రారంభ దశలోనే గుర్తించి వచ్చే నెలల్లో స్పెసలిస్ట్ వైద్యులచే మెగా వైద్య క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. సిబ్బంది ప్రతి 6 నెలలకు ఒకసారి తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సిబ్బందే సమర్థవం తమైన పరిపాలనకు బలమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యు లు డా మాధ్గుసూదన్, బాబూరావు, డా కుమారస్వామి, ఫణి కుమా ర్, డా వెంకన్న, సంతోష్, శ్రీనివాసరావు, రాధిక, స్వాతి టీజీఓ ప్రతినిధులు, టీఎన్జీవో అధ్యక్షులు బూరుగు రవి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం అధ్యక్షులు శంకరయ్య, వైద్య బృందం మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ కేంద్రంగా రుద్రమ వి.౦౹ రాకెట్ లాంచ్

**కుడా సహకారంతో ఏటిడిఆర్ఎల్ ఆధ్వర్యంలో వినూత్న ప్రయోగం.. నేడు భద్రకాళి సాక్షిగా నింగిలోకి**



**వరంగల్ సిటి ఫిబ్రవరి27 ప్రభాతవార్త** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎడ్యుకేషనల్ మోడల్ రాకెట్ ప్రయోగానికి ఓరుగల్లు వేదిక అయ్యింది. వరంగల్ నగరంలోని భద్రకాళి చెరువులో రుద్రమ వి.0.1 అనే మోడల్ రాకెట్ ప్రయోగం జరుగబోతోంది. ఈ తరహా ప్రయోగం రాష్ట్రంలో ఇదే మొదటి సారి కావడం గమనార్హం. వరంగల్ కు చెందిన యువ శాస్త్రవేత్త ఏటిడిఆర్ఎల్ వ్యవస్థాపకుడు, ఇస్రో రిజిస్టర్డ్ స్పేస్ ట్యూటర్డ్ శశాంక్ భూపతి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5గంటలకు ఈ మోడల్ రాకెట్ ప్రయోగం జరుగబోతోంది. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా) సహకారంతో ఏటిడిఆర్ఎల్, ఎన్ ఐ టీ వరంగల్ ఆధ్వర్యంలో ఖిఎక్స్ ప్లోరా 2026ఖి పేరిట ఈ మోడల్ రాకెట్ లాంచ్ చేయబోతున్నారు. భద్రకాళి బండ్ వద్ద రాకెట్ కు కావాల్సిన పూర్తి ఏర్పాట్లు చేశారు. కాగా ఖిఎక్స్ ప్లోరా 2026ఖి పేరిట నిర్వహిస్తు న్న ఈ కార్యక్రమంలో ఈ నెల 18 నుంచి 27 వరకు ఔత్సహికులకు టెలిస్కోప్ ల ద్వారా గ్రహాలను విక్షించే అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. రాణి రుద్రమదేవి వీరత్వానికి ప్రతీకగా నేడు ఆమె పేరు తో రుద్రమ వి.01 రాకెట్ గా నిర్వాహకులు నామకరణం చేశారు. ఇస్రో రిజిస్టర్డ్ స్పేస్ ట్యూటర్డ్ శశాంక్ భూపతి ఆలోచనలను కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్ పాయ్ దృష్టికి తీసుకెళ్ళడంతో ఈ ప్రయోగానికి అంకురార్పణ జరిగినట్లు తెలుస్తోం ది. ఈ ప్రయోగానికి అవసరమైన నిధులను ఖికుడాఖి వెచ్చిస్తుం డటం గమనార్హం. కాళోజి కళా క్షేత్రంలో నేడు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 4:30 గంటల వరకు సమావేశం నిర్వహించనున్నారు. దీనిపై పలువురు శాస్త్రవేత్తలు ప్రసంగించనున్నారు. అనంతరం సాయం త్రం 5:30గంటలకు భద్రకాళి బండ్ నుంచి రాకెట్ లాంచ్ చేయను న్నారు. 4అడుగుల పొడవు, తేలికపాటి(దాదాపు 500(గ్రాములు) బరువు ఉంటుందని తెలుస్తోంది. భూమి నుంచి సుమారు 3వేల అడుగుల వరకు నింగిలోకి దూసుకెళ్లి, ప్యారాచూట్ సహాయంతో సురక్షితంగా తిరిగి దిగుతుంది. స్పేస్ ఎడ్యుకేషన్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం, భవిష్యత్ లో ఆసక్తి పెరిగేలా చేయడమే ఖిరుద్రమ వీ. 01ఖి రాకెట్ ప్రయోగం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.

## ఎన్నికల్లో ఇచ్చినమాట నిలబెట్టుకున్న సర్పంచ్ ధరావత్ రాజమణి



**నర్మెట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పలగడ్డ నుండి రత్నతండా వరకు రోడ్డు వేయిస్తానని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ శుక్రవారం నెరవేర్చామని తెలియజేయడానికి సంతోషిస్తున్నామని గ్రామ సర్పంచ్ ధరావత్ రాజమణి (రాజునాయక్) తెలిపారు. ఇప్పలగడ్డ నుండి రత్నతండాకు సరైన రవాణా మార్గంలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి తక్షణమే స్పందించి తన సొంత ఖర్చులతో నాణ్యమైన మొరంతో మట్టి రోడ్డును వేయించడం జరిగిందన్నారు. దీని ద్వారా రవాణా సదుపాయం మెరుగుపడటమే కాకుండా స్థానికులకు ఎంతో ఊరట లభిస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చడానికి మా పాలకవర్గం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకమే మమ్మల్ని నడిపిస్తుందని, వారికి ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే వరకు విశ్రమించము అని, రాబోయే రోజుల్లో ఇప్పలగడ్డ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడడమే మా ఏకైక లక్ష్యం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇట్టబోయిన సురేష్, వార్డ్ సభ్యులు ధరావత్ వినోద్, ఇట్టబోయిన శ్రీనివాస్, బానోత్ రవి, నాయకులు ధరావత్ కాలరాం, ధరావత్ చంద్రు, ధరావత్ బాలు, హరి సింగ్, రెడ్యా, నరేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ



కొడకండ్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

కొడకండ్ల మండలకేంద్రంలోని రైతు వేదికలో పలు సంక్షేమ పథకాల చెక్కులను, కళ్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12మంది లబ్ధిదారులకు కలిపి రూ.12,10,116/ విలువైన కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదేవిధంగా, 45 మంది లబ్ధిదారులకు రూ.18లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, వేగవంతంగా సహాయం అందేలా అధికారులు కృషి చేయాలని సూచిస్తూ, ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, వివిధ గ్రామ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, ఎంఆర్వో కోల చంద్రమోహన్, సంబంధిత అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## గబ్బెటలో ఎల్లమ్మతల్లి గుడికి భూమిపూజ



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం గబ్బేట గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్ గౌడ్ అధ్యక్షతన దేశగురువు ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేదమంత్రోచ్చరణల మధ్య మాత ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం అంగరంగా వైభవంగా ముగ్గుపోసి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గ్రామసర్పంచ్ ఉపేంద్ర అనిల్‌కు ఎల్లప్పుడూ తోడుగాఉండి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో గబ్బెట గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళతామని హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో దేవాలయాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, ఇందుకు గ్రామ ప్రజలందరు సహకరించాలని కోరారు. గ్రామంలో ఏప్రిల్ చివరివారం నుండి మే మొదటి వారం వరకు గ్రామదేవతల పండుగలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, జిల్లా యువజన నాయకులు లోనె శ్రావణ్ కుమార్, వడ్లకొండ శివప్రసాద్. ఉప సర్పంచ్ ఇంజ వెంకటస్వామి. వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆట పాటలతో చిన్నారులకు విద్యను అందించాలి - కామారెడ్డిగూడెం సర్పంచ్ చింతరవి



**దేవరుప్పుల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో విద్యను అందించాలని కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం అంగన్వాడి సెంటర్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం, యూనిఫార్మ్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం యూనిఫార్మ్స్ అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ చింత రవి మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు ఆరోగ్యంగా దృఢంగా ఉండడం కోసం ప్రభుత్వం నాణ్యమైన పౌష్టిక ఆహారం అందజేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సావిత్రి, ఉప సర్పంచ్ పులిపంపుల భాస్కర్, వార్డు సభ్యులు చింత లక్ష్మీ, మరాటి నర్సమ్మ, కొండయ్య, మారేపల్లి స్వాతి, మురళి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలి, అంగన్ వాడి టీచర్లు దుద్దుల నిర్మల, గాదరి రాములమ్మ, నారెడ్డి దేవేంద్ర, ఆశ వర్కర్ మహమ్మద్ పర్వీన్, పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన ఫైర్‌ఫర్ బచ్చన్నపేట సభ్యులు

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట పట్టణంలోని ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని శుక్రవారం ఫైట్ ఫర్ బచ్చన్నపేట సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంపి కిరణ్ కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించిన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఫైట్ ఫర్ బచ్చన్నపేట సభ్యులు వడ్డేపల్లి యాకంరెడ్డి, అఖిల్ మాల, దేవరకొండ మహేష్, మహమ్మద్ అష్రఫ్, గంధమల్ల నాగరాజు గంధమల్ల స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు .




## ఘనంగా వికలాంగుల హక్కుల జాతీయవేదిక జెండావిష్కరణ



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 33జిల్లాల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరించారు. బచ్చన్నపేట మండలంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మామిడాల రాజేశ్వరి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల రక్షణ కోసం వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం చేస్తున్న కృషిని వారు వివరించారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లోనూ ఎన్‌పిఆర్‌డి కార్యకర్తలు దివ్యాంగులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బచ్చన్నపేటలో రాజేశ్వరి నేతృత్వంలో మహిళా విభాగం చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. కార్యక్రమంలో బైరగోని మహేష్, గొడుగు రాజమణి ,మిన్నలాపురం భాస్కర్, తాళ్లపెల్లి రాకేష్, బిక్షపతి, శ్రీనువాస్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## హైమస్ లైట్లు ప్రారంభం



**కొడకండ్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

కొడకండ్ల లోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి నిధులనుంచి ఏర్పాటు చేసిన హైమస్ లైట్లను సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ,ఎస్సై చింతా రాజు, కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్‌లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అవసరమైనచోట ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సహకారంతో మరిన్ని లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, జీబీ తండా సర్పంచ్ గుగులోత్ వీరన్న నాయక్, వార్డ్ సభ్యులుమార్గం వంశీకృష్ణ, అందె అరుణ్, ఏఎస్ఐ రమేష్ గౌడ్, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు దూలం సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా డా . కె.వి.కృష్ణారావు,

**ఖమ్మం ఫిబ్రవరి 27**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా డా . కే.వి. కృష్ణారావు ను నియమి స్తున్న ట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ పదవి పట్ల డా.కే.వి. కృష్ణా రావు సంతోషము వ్యక్తం చేస్తూ , పదవిని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడుకి ప్రత్యేక ధన్యవాదాలను ,కృతజ్ఞ తలను తెలియ చేశారు. మున్ముందు రెట్టింపు ఉత్సాహంతో తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం, వారి సంక్షేమం కోసం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ను అమలు చేయించడం కోసం పోరాడుతానని అన్నారు.




# కుల దురహంకారానికి పసికందు బలి

**నిందితులపై కఠిన చర్యలు**

**తీసుకోవాలని టీపీఎఫ్ జిల్లా**

**అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్**

కాటారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రవర్ణాల కుల దురహంకారానికి రజక కుటుంబానికి చెందిన రెండేళ్ల పసికందు బలికావడం హేయమైన చర్య అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్ ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ ఖండించారు. భాదిత మహిళ "కులం పేరుతో దూషిస్తూ నా భర్తను, నన్ను విచక్షణ రహితంగా కొట్టారన్నారు. అగ్రకుల వ్యక్తి మధురెడ్డి కాళ్లతో తన్నడం వల్లనే నా కూతురు చనిపోయింది" అని చెప్పినా కేసును తప్పుదోవ పట్టించారని అన్నారు.

నిందితులపై కఠిన చర్యలు డిమాండ్



నిందితులను కఠినంగా శిక్షి ంచాలని, తక్షణమే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు. పోలీసులు బాధితులకు న్యాయం చేయకుండా తల్లిదండ్రులపై అక్రమ కేసులు నమోదు చేసి, కొందరు నిందితులను అరెస్టు చేయకపోవడం పక్షపాతానికి నిదర్శనమని మండిపడ్డారు.

**బాధిత కుటుంబానికి సహాయం...**

చిన్నారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హైకోర్టు జోక్యం చేసుకుని జుడిషియల్ విచారణ జరిపించాలని కోరారు.

**ఘటన నేపథ్యం...**

కేవలం 100 రూపాయల టికెట్ కొనలేమని చెప్పినందుకు స్థానిక సర్పంచ్, అగ్రవర్ణ వ్యక్తులు బీసీ కుటుంబంపై కులం పేరుతో దూషిస్తూ దాడి చేశారు. ఈ క్రమంలో మహిళ బట్టలు చింపివేసి, రెండేళ్ల చిన్నారిని కాళ్లతో తొక్కడంతో ప్రాణాలు కోల్పోయింది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచ దేశాలు ముందుంటుంటే మన దేశంలో మతం, కులం పేరిట ఇలాంటి దారుణాలు జరగడం శోచనీయమని పీక కిరణ్ అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఐత బాపు, తెలంగాణ రైతు పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్, టీపీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు దారకొండ సూర్య శంకర్, వెంకటేశ్వర్లు, నామాల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**కాటారం సర్పంచ్ పంతకాని సడవలి**

**వివేకానంద స్కూల్ డే ఫంక్షన్‌లో సర్పంచ్ దిశా నిర్దేశం**

కాటారం , ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



స్థానిక వివేకానంద హై స్కూల్‌లో జరిగిన స్కూల్ డే ఫంక్షన్ అందరినీ ఆకట్టుకుంది. కాటారం సర్పంచ్ పంతకాని సడవలి ప్రధాన అతిథిగా పాల్గొని, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యా రంగంలో మీరు సాధించిన ప్రతి స్థాయి మీ భవిష్యత్తును మెరుగుపరుస్తుందన్నారు. కష్టపడి చదువుకోండి, గ్రామాంచాల అభివృద్ధికి సహకరించండి అని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు పాడుకొన్న పాటలు, నృత్య కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ యువజన నాయకులు చీమల వంశీ, కొండల్ తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ విద్యార్థుల విజయాలను ప్రశంసించి, భవిష్యత్ కార్యక్రమాల గురించి వివరించారు.

## బాల బాలికలకు రక్షణగా షీ టీమ్స్

**అపరిచిత వ్యక్తులు తారాసబడితే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి**

**జడ్పీహెచ్ఎస్(గర్ల్స్ ) హైస్కూల్ మహదేవపూర్ నందు షీ టీం అవగాహన**

మహాదేవపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



జ య ్ ం శ ్ ం క ్ ర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు, మహాదేవపూర్ పిఎస్ పరిధిలోని జడ్.పి.ఎస్. ఎస్(గర్ల్స్ )హైస్కూల్ లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ విద్యార్థినిలతో మాట్లాడుతూ.. విద్యార్థినీలు చదువు మీద దృష్టి పెట్టాలని, చెడు ఆలోచనలకు తావివ్వకూడదన్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్ వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని సూచించారు. విద్యార్థులు సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్ కి దూరంగా ఉండాలన్నారు. వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష ్యం అని తెలిపారు. అలాగే ఆడ పిల్లలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు, షీ టీం వాట్సాప్ నెంబర్ 8712658162 అత్యవసర నెంబర్ టోల్ ఫ్రీ 100/112 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930 సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, బాలల రక్షణ చట్టాలు గురించి కూడా వివరించారు. ఆకతాయిలు నుంచి అమ్మాయిలు గౌరవంగా ఉండాలని, సమాజంలో బాధ్యతగా ఉంటూ నడవడికలో మార్పు తెచ్చుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్(గర్ల్స్ )స్కూల్ అధ్యాపక సిబ్బంది, 100 మంది విద్యార్థిని విద్యార్థులు, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, కానిస్టేబుల్ శ్రీనివాస్, రజినీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్స్ స్వాధీనం

**బాధితులకు అందజేసిన మహదేవపూర్ పోలీసులు**

మహదేవపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వెలికితీయడంలో మహదేవపూర్ పోలీసులు మరోసారి విజయం సాధించారు. వేర్వేరు ప్రాంతాల్లో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు, పోలీసులు శ్రమించి వాటిని తిరిగి అప్పగించారు. మహదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన బండం సుశీల తన నోకియా మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకోగా, మహదేవపూర్ గ్రామానికి చెందిన దొబ్బెట మహేష్ తన ।శీ మొబైల్ ఫోన్‌ను, అలాగే కాటారం గ్రామానికి చెందిన చింత రంజిత్ తన వన్ ప్లస్ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు.

**సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తింపు...:** బాధితులు తమ ఫోన్లు పోయినట్లు మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు వెంటనే స్పందించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సీఈఐఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ) పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ నంబర్లను ట్రాక్ చేశారు. ఈ సాంకేతికత సాయంతో ఫోన్లు ఎక్కడ ఉన్నాయో గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు.

**బాధితులకు అప్పగింత...:** శుక్రవారం మహదేవపూర్ ఎస్ఐ కె. పవన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ పున్నం కలిసి రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను సంబంధిత బాధితులకు అందజేశారు. తమ ఫోన్లు తిరిగి లభించడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ..ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు.

## 15వార్డు లో మెడికల్ క్యాంపు

భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



భూపాల పల్లి మున్సి పాలిటీ పరిధిలోని 15వార్డు కాకతీయ కాలనీ కౌన్సిలర్ , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివా స్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కాకతీయ కాలనీ పరిధిలోని ప్రజలందరు వచ్చి సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిణి, అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చీమల బజార్లో పైప్ లైన్ మరమ్మత్తు పనులు

**క్షేత్రస్థాయిలో పరిశీలించిన సర్పంచ్, ఉప సర్పంచ్**

**గ్రామస్తుల తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యం**

**కాటారం సర్పంచ్ పంతకాని సడవలి వెల్లడి**

**యుద్ధప్రతిపాదికన పైప్ లైన్ మరమ్మత్తులు**

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**

కాటారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని గారెపల్లిలో గల చీమల బజార్లో గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన తాగునీటి సరఫరాను పునరుద్ధరించేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం నడుం బిగించింది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి పనులను పర్యవేక్షి ంచాల్సి ఉండగా, శుక్రవారం చీమల బజార్లో జరుగుతున్న పైప్ లైన్ మరమ్మత్తు పనులను కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఉప సర్పంచ్ కొండగొర్ల బాణయ్య స్వయంగా పరిశీలించారు.పైప్ లైన్ లీకేజీ కారణంగా తాగునీరు వృధా కావడమే కాకుండా, బజార్లోని నివాసితులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించిన అధికారులు, వెంటనే మరమ్మత్తు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పనులు జరుగుతున్న తీరును, నాణ్యతను సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా జాప్యం జరగకుండా, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించాలని సిబ్బందిని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామ ప్రజల సంక్షేమమే తమ ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజాప్రతినిధులు స్వయంగా క్షేత్రస్థాయికి వచ్చి సమస్యను పరిష్కరి స్తుండటంపై చీమల బజార్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శఫీర్ ఖాన్, సిబ్బంది మరియు స్థానిక నాయకులు చీమల వంశీ పాల్గొన్నారు.



# కొట్టే అంకులు కుటుంబానికి పుట్ట మధూకర్ పరామర్శ..

**అండగా ఉంటాం.. అధైర్యపడకండి...**

**. మహదేవపూర్, ప్రభాతవార్త**



మహదేవపూర్ మండలం పలుగుల గ్రామంలో ఇటీవల మరణించిన కొట్టే అంకులు కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు. అంకులు మృతి చెందిన వార్త తెలుసుకున్న ఆయన నేరుగా గ్రామానికి చేరుకుని, మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పుట్ట మధూకర్ ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఏదైనా అవసరం ఉంటే నేరుగా సంప్రదించాలని ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల కుమార్, మాజీ సర్పంచ్ లాస్మయ్య, వార్డు మెంబర్లు నిట్టూరి రమాదేవి, నిట్టూరి రమేష్, మాజీ వార్డు మెంబర్ నిట్టూరి రాజబాబు పాల్గొన్నారు. వీరితో పాటు మచ్చ రాజేష్, సురేష్, బానేష్, సంపత్, మానేం శ్రీనివాస్, మంద సమ్మయ్య, శంకర్, కర్ణాకర్, రవి తదితర గ్రామస్తులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుదురుపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన...

**రూ.20 లక్షలతో నూతన భవన నిర్మాణం..**

**ముగ్గు పోసి పనులు ప్రారంభించిన సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి**

**మహదేవపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



మహదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సుమారు 20 లక్షల రూపాయల నిధులతో మంజూరైన ఈ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి ముగ్గు పోసి, భూమి పూజ నిర్వహించి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామస్తులకు మెరుగైన సేవలందించేందుకు, పాలనా సౌలభ్యం కోసం ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో కూడిన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆమురాజి యశోద రవి, వార్డు సభ్యులు మరబోయిన రాజు, మరబోయిన మోనిక రాజశేఖర్, సోయం శశికాంత్, గోగుల మాధవి ప్రవీణ్, తలారి సమ్మయ్య, మాదరి మధుకర్, గోగుల నాగేందర్ పాల్గొన్నారు. వీరితో పాటు పంచాయతీ కార్యదర్శి చల్లూరి ఇందిరా, వర్క్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, గ్రామ సేవకులు, కారోబార్ మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ఉండాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**



పేదరిక నిర్మూలన, ఆరోగ్య సేవల విస్తరణ, మహిళా సాధికారత, డిజిటల్ చేర్పు వంటి కీలకరంగాల్లో గణనీయ పురోగతి సాధించడం 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ఉండాలని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పేర్కొన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో, సోషల్ సైన్సెస్ ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య బి.సురేష్ లాల్ అధ్యక్షతన ఫిబ్రవరి 26-27 తేదీలలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు "ఇంటిగ్రేటింగ్ ఎస్‌డీజీస్ ఫర్ వికసిత్ భారత్ 2047 అచీవ్‌మెంట్స్ అండ్ పాత్‌వేస్" ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, వివిధ శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. యువత, మహిళలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ రంగం భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆచార్య టి. మనోహర్ మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్ సాధన కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాకుండా, సమానత్వం, పర్యావరణ సమతుల్యత, సామాజిక న్యాయం, సాంకేతిక ప్రగతి సమన్వయంతో కూడిన సమగ్ర అభివృద్ధిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. యు.జి.సి సమన్వయ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎస్‌డీజీఎస్ లక్ష్యాలను దేశ జాతీయ అభివృద్ధి అజెండాతో సమన్వయం చేసుకుని 2047 నాటికి వికసిత్ భారత్ సాధన దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోషియాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.స్వర్ణలత, తెలుగు విభాగాధిపతి డా. ఎం. లింగయ్య, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డా. సంకినేని వెంకటయ్య, చరిత్ర విభాగాధిపతి డా. చిలువేరు రాజ్‌కుమార్, జర్నలిజం విభాగాధిపతి డా.సంగాని మల్లేశ్వర్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డా. ఆకుతోటి శ్రీనివాసులు, ఇంగ్లీష్ విభాగాధిపతి డా.ఆర్.మేఘనా రావు, లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డా.బి.రాధికా రాణితోపాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత అధ్యాపకులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**



ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం డా. ఎస్. శ్రీదేవి ఆధ్వర్యంలో హనుమకొండలోని సమ్మయ్యనగర్‌లో నిర్వహిస్తున్న 7రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా 2వ రోజు సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన ఎస్.ఐ. చరణ్, ఎస్.ఐ. శివ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులు, సమ్మయ్య నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు సైబర్ నేరాల స్వరూపం, వాటి ప్రభావం గురించి వివరించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ కాల్స్, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, బ్యాంక్ అకౌంట్ హ్యాకింగ్ వంటి ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా ఉంచుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం, బలమైన పాస్‌వర్డ్ వినియోగించడం, ఓటీపీని ఎవరితోనూ పంచుకోకపోవడం వంటి భద్రతా చర్యలను తెలియజేశారు.

# ఏ.ఎమ్.ఆర్ లో మెడికల్ క్యాంపు..



**.మల్హర్ రావు, ఫిబ్రవరి 27, ప్రభాతవా**

మండల కేంద్రమైన తాడిచర్ల లో ఉపరితల బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎమ్ ఆర్ సంస్థలో శుక్రవారం కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి



ఆదేశాల మేరకు కంపెనీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ మరియు హెచ్ఆర్ డీజీఎం రమేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన ఫార్చ్యూన్ మెడ్ కేర్ హాస్పిటల్ కి సంబంధించిన కార్డియాలజిస్ట్ మెడికల్ ఆఫీసర్స్ కంపెనీలో కార్మికులకు మరియు అధికారులకు గుండెకు సంబంధించిన వైద్యపరీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు,ఉద్యోగులు కార్మికులు తమ ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలని యోగ, వ్యాయామం చేస్తూ ఒత్తిడిని జయించాలని సూచించారు. మెడికల్ క్యాంపు నిర్వహణపై కార్మికులు మరియు ఉద్యోగస్తులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫార్చ్యూన్ మెడ్ కేర్ క్యాంపు ఇన్చార్జి గజవెల్లి గణేష్ సిఎస్ఆర్ సూపర్వైజర్ బొబ్బిలి నరేష్ నారమల్ల నవీన్ మరియు హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# రవాణా సౌకర్యాలను విస్తరించడమే ప్రభుత్వ ధ్యేయం..

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**నూతన బస్సు సర్వీసును ప్రారంభం**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

గణపురం నుండి హైదరాబాద్ వరకు నూతన బస్ సర్వీసును భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , జిల్లా ఎస్పీ సంకీర్త్ సంయుక్తంగా శుక్రవారం గన్పూర్ బస్ స్టాండ్ లో ప్రారంభించారు. గన్పూర్ బస్ స్టాండ్‌లో నిర్వహించిన నూతన బస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో



పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ నగరానికి రాకపోకలు సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సర్వీసును ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వైద్య సేవలకు వెళ్లే ప్రజలు తదితరులకు ఈ సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యాలను విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో రవాణా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ ప్రయాణికులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బస్సులో ప్రయాణించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.





మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లోని మీసేవ, ఆధార్ కేంద్రాలను ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీసేవ జిల్లా మేనేజర్లు విజయ్, రాకేష్ ఈ తనిఖీలలో పాల్గొన్నారు. సేవలు వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని నిర్వాహకులకు సూచించారు. మీసేవ ద్వారా ప్రస్తుతం రెండు నిమిషాల్లోనే కుల ధృవీకరణ పత్రం జారీ అవుతోందని తెలిపారు. ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదేశించారు. టిజిపిఎస్సి పోర్టల్‌లో ఓటిఆర్ నమోదు కోసం అవసరమైన నాన్ క్రీమీ లేయర్ సర్టిఫికెట్ వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. పొరపాట్లు జరిగితే అభ్యర్థులకు ఇబ్బందులు కలుగుతాయని చెప్పారు. మీసేవలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ సేవలను రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. సాంకేతిక సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన రుసుములకంటే ఎక్కువగా వసూలు చేస్తే సంబంధిత కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీసేవ కేంద్రాల్లో తప్పనిసరిగా సిటిజన్ చార్టర్, మీసేవ లోగో, భూభారతి వివరాలు, అధికారుల ఫోన్ నంబర్లు ప్రదర్శించాలని ఆదేశించారు. కేంద్రాలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కళ్యాణలక్ష్మి, జనన-మరణ ధృవీకరణ పత్రాలు వంటి సేవలను తప్పులు లేకుండా నమోదు చేయాలని పేర్కొన్నారు. మీసేవ ఆపరేటర్లు ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించి అన్ని ఆన్లైన్ సేవలను అందించాలని సూచించారు. యూనివర్సల్ క్లయింట్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆధార్ సేవలు మరింత సులభతరమయ్యాయని తెలిపారు. ఈ తనిఖీలలో మీసేవ జిల్లా మేనేజర్లు పోలోజు విజయ్, రాకేష్ మరియు మీసేవ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### సబ్సిడీ రుణాలకు నమోదు అవసరం.

### జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఏ.సిద్ధార్థ రెడ్డి.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ. సిద్ధార్థ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలనుకునే యువత తప్పనిసరిగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వ్యాపార రంగంపై ఆసక్తి ఉన్న వారికి ఉద్యమ్ నమోదు ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలు, ఇతర ప్రోత్సాహకాలు పొందాలంటే ఉద్యమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని పేర్కొన్నారు. సదస్సులో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యత, అర్హత ప్రమాణాలు, ఆన్‌లైన్ దరఖాస్తు విధానం, లబ్ధులు వంటి అంశాలను వివరించారు. ఉద్యమ్ నమోదు ద్వారా బ్యాంకు రుణాలు, సబ్సిడీలు, టెండర్లలో ప్రాధాన్యత వంటి ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించేవారు సరైన దశలోనే ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఈడీసీ మేనేజర్ విక్రమ్, అసిస్టెంట్ మేనేజర్ భుక్య శ్రీకాంత్, రిసోర్స్ పర్సన్ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ రామేందర్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించినప్పుడే సంక్షేమం అందుతుంది

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్లో సోషల్ సైన్సెస్ ఆర్ట్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు విజయమార్గాలు అనే అంశంపై ప్యానల్ డిస్కర్షన్ జరిగింది. ఈ ప్యానల్ డిస్కషన్ ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ భారతదేశం సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆహార కొరతను నిరక్షరాస్యాతను మంచి జీవన విధానాన్ని సాధించాలని తద్వారా దేశం పురోగతిలో ఉంటుందని తెలిపారు. మరొక అతిథి హైదరాబాద్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య రమణమూర్తి మాట్లాడుతూ జిడిపి పైననే దృష్టిపెడుతూ ఆర్థిక అసమాన తలను పట్టించుకోవడం లేదు అన్నారు. థర్మల్ విద్యుత్ శక్తిని ఎక్కువగావాడడం వల్ల పర్యావరణంలో అసమతౌల్యం ఏర్పడి ముందుతరాలకు పెను ప్రమాదం సంభవించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య విజయ్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. అసమానతలు, పేదరికం పర్యావరణం జెండర్ ఈక్వాలిటీ ఆహార కొరత లేకుండా ఉండే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించినప్పుడే వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడానికి వీలవుతుందని తెలిపారు. కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య జ్యోతి రాణి మాట్లాడుతూ 2015 మిలీనియం గోల్స్‌లో పేదరికం తగ్గించడం ఆహార అందించడం, మంచి జీవన సదుపాయాలు కల్పించడం ఆరోగ్యము విద్యసదుపాయాలు అందించడం అసమానతలు లేకుండా ఉండే సమాజాన్ని నిర్మించినప్పుడు మాత్రమే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి వీలవుతుందని అన్నారు. ప్రపంచీకరణ వల్ల ఉపాధి రహిత వృద్ధి జరిగిందని కృత్రిమ మేధస్సు వల్ల ఉపాధి తగ్గిన వృద్ధిగా మారుతుందని తెలిపారు. సెమినార్ డైరెక్టర్ ఆచార్య సురేష్ లాల్ ఆచార్య స్వర్ణలత డాక్టర్ మేఘన రావు డాక్టర్ రాధిక రాణి ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

# దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ధర్నా

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**




ఢిల్లీ జెఎన్‌యు యూనివర్సిటీ వీసీ శాంతి దూలపూడి పండిత్‌లను వెంటనే తొలగించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రోజున ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో జెఎన్‌యు యూనివర్సిటీ వీసీ దిష్టి బొమ్మను దగ్ధం చేసే క్రమంలో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం ఢిల్లీలోని జెఎన్‌యు యూనివర్సిటీలో కొంత మంది మతోన్మాద సంఘాల నాయకులు సమస్యలపై ప్రశ్నించిన విద్యార్థులపై అలాగే అధ్యాపకులపై కులంపేరుతో మతం పేరుతో దూషించి వారిని విపరీతంగా కొట్టారన్నారు. ఇంత నిర్లక్ష్యంగా ఉన్న యూనివర్శిటీ వీసీని వెంటనే తొలగించాలని, కేంద్ర ప్రభుత్వం అధికారులు స్పందించి దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని అరెస్టు చేయాలన్నారు. అలాగే ఈ దాడికి నైతిక బాధ్యత వహిస్తూ యూనివర్సిటీ వీసీ తన పదవికి రాజీనామా చేయాలన్నారు. లేదంటే దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అన్ని యూనివర్సిటీలలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్, బీరెడ్డి జశ్వంత్, రాహుల్, సాయి, పవన్ కుమార్, యోగి, ప్రభాస్, ఆర్య, గణేష్ పాల్గొన్నారు.

# ములుగు వార్త

# సివిల్ సప్లైస్ డీఎంను కలిసిన మిల్లర్లు

### డీఎం కి మిల్లర్ల సమస్యలు తెలిపిన జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా సివిల్ సప్లైస్ డీఎంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కృష్ణవేణిని ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బాధం ప్రవీణ్ పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న మిల్లింగ్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని కోరారు. దీనిపై డీఎం కృష్ణవేణి సానుకూలంగా స్పందించారు. అలాగే గన్నీ సంచుల (బార్ధాన్) లెక్కలు, ధాన్యం మిల్లింగ్‌కు సంబంధించిన పరిపాలనా సమస్యలు, చెల్లింపుల ఆలస్యం, రవాణా, నిల్వ ఇబ్బందులు తదితర అంశాలను వివరించారు. రైస్ మిల్లర్లు ఎదు ర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బాధం ప్రవీణ్‌తో పాటు సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు మేడారానికి మంత్రి పొంగులేటి రాక.

### రెండు రోజుల పర్యటనలో మంత్రి పొంగులేటి.

### మేడారం, మల్లూరు దేవాలయాల సందర్శన.

### దేవాలయాల అభివృద్ధి పనుల సమీక్ష.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు జిల్లాకి చేరుకోనున్నారు. నేడు రేపు ములుగు జిల్లాలో రెండు రోజుల పర్యటన చేపట్ట నున్నారు. ఈ మేరకు అధికారిక పర్యటన కార్యక్రమాన్ని విడుదల చేశారు. పర్యటనలో భాగంగా మంత్రి ఈరోజు మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి బయలుదేరి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరు కోనున్నారు. అనంతరం సమ్మక్క-సారలమ్మ ఆలయాన్ని సందర్శించి, ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించనున్నారు. ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాత్రికి మేడారం హరిత హోటల్‌లో బస చేయనున్నారు. మార్చి 1న ఉదయం మేడారం నుంచి బయలుదేరి మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం తిరిగి మేడారం చేరుకుని హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. మంత్రి పర్యటన సందర్భంగా భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. జిల్లా అధికారులు సమన్వయంతో పర్యటన ఏర్పాట్లు చేపడుతున్నారు.

# కమలాపురం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

మంగపేట ఫిబ్రవరి27, ప్రభాతవార్త.

మంగపేట మండలంలోని కమలాపురం జడ్పీపిఎస్ ఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించే స్వయం పరిపాలన దినోత్స వం ఘనంగా, ఆహ్లాదకరంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకరోజు ముఖ్యమంత్రిగా అందుగుల ఆకాష్ డిప్యూటీ సీఎం గా సాయి నిఖిల్, మంత్రి గా మనికుమార్ ఎంఎల్ ఏ గా పూజిత, కలెక్టర్ గా సాయి, డిప్యూటీ కలెక్టర్ గా ఇమ్రాన్ ఆర్జెడి గా చైత్ర, డిఈఓ గా మోహన్ సందీప్, డిప్యూటీ డిఇఓ గా మణిదీప్, సుల్తాన హెడ్మాస్టర్ గా లిసా ఎంఈఓ గా పావని, తహసీల్దార్ గా వీరేంద్ర, అనేక వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు ఈ సందర్భంగా సీఎంగా వ్యవహరించిన అందుగుల ఆకాశ పదవ తరగతి విద్యార్థి మాట్లాడుతూ సీఎంగా వ్యవహరించడం చాలా



సంతోషంగా ఉందన్నారు నిజజీవితంలో కూడా అయితే బాగుండేదని ఆశాభావం వ్యక్తం చేశాడు విద్యార్థులందరూ కూడా చాలా సంతోషంగా వారి వారి పాత్రలలో జీవించారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గడ్డి శ్రీనివాస్ ఉపాధ్యాయులు ప్రసాద్ రాజేశ్వరరావు నర్సింగరావు నాగలక్ష్మి మోలాలి రమేష్ నరేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై లారీలు నిలిపితే కఠిన చర్యలు

ప్రాణా పాయ స్థితిలో ఉన్న లారీ డ్రైవర్ని ప్రాణాలు కాపాడిన పసర ఎస్ ఐ తాజుద్దీన్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర 163 వ జాతీయ రహదారిపై ఎక్కడ బడితే అక్కడ లారీలు రహదారిపై నిలుపుతే కఠిన చర్యలు తీసుకుంటామని, పసర ఎస్ఐ తాజుద్దీన్ హెచ్చరించారు. గురువారం రాత్రి సుమారు 10గం, లకు, పసర పోలీస్ స్టేషన్ పరిధిలోని, కోటగడ్డ క్రాస్ వద్ద, రోడ్డు పక్కన ఉన్న ఇసుక లారీని, వెనక నుండి వేగంగా వస్తున్న ఇసుక లారీ , ఢీకొనడంతో, వెనక లారీ క్యాబిన్ నుజ్జు నుజ్జు ఆయ్యి, డ్రైవింగ్ చేస్తున్న రాజేష్, అందులో ఇరుక్కోవడంతో, సమాచారం తెలిసిన వెంటనే పసర, ఎస్సై ,తాజొ ద్దీన్, సంఘటన స్థలానికి చేరుకొని, క్యాబిన్లో ఇరుక్కుని కాలు నుజ్జు నుజ్జు అయ్యి, విలవిలలాడుతున్న రాజేష్ ని, ప్రాణాలు కాపాడాలని, వెంటనే జెసిబి సహాయంతో శుక్రవారం తెల్లవారు జామున రెండు గంటల సమయానికి లారీ క్యాబిన్



కట్ చేసి, రాజేష్ ని బయటికి తీసి, ప్రాణాయాప స్థితిలో రాజేష్ ని 108 సాయంతో వెంటనే ములుగు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ప్రమాదం కన్నా, మనిషి ప్రాణం, చాల విలువైనది, అనే సమయస్ఫూర్తితో, డ్రైవర్ రాజేష్ ప్రాణాలు కాపాడిన, ఎస్ ఐ తాజొ ద్దీన్, సెకండ్ ఎస్ ఐలు సతీష్ ఆంజనేయులు కి, మండల ప్రజలు అభినందనలు తెలిపారు

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

భక్తులకు అన్నదానం.





**మంగపేట ఫిబ్రవరి27, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని కమలాపురం బిల్ట్ కాలనీలో ని శ్రీ వెంకంటేశ్వర స్వామి ఆలయంలో 27వ వార్షికోత్స వంలో భాగంగా శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్ల ఉత్స వ విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వాహించారు. అనంతరం ఆలయ పూజారులు ప్రతాపురం శ్రీనివాస చార్యులు, వంశీకుమారా చార్యులు. వరంగల్ నుండి కాటూరి రామచంద్రా చార్యులు, కలకోట రామా చార్యులు. స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వాహించారు. ఉదయం అభిషేకం, విశ్వసక్షేణ పూజ, పుణ్య అహవచనం, పంచ కలశ స్థాపన, పంచామృతాలతో స్వామి అమ్మవార్ల విగ్రహాల కు అభిషేకం నిర్వహించారు. అనంతరం వేద మంత్రాలతో స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం నల్లూరి పద్మారావు ఆధ్వర్యంలో, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మండల ప్రజల సహాయ, సహకారంతో స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వాహించారు. ఈ కళ్యాణం కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్, మంగపేట ఎస్.ఐ టీవీఆర్ సూరి, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ పనులు ప్రారంభించిన సర్పంచ్

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కోటి రూపాయల సిసి రోడ్ పనులు సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించినారు. సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సిసి రోడ్ మరియు సైడ్ కాలువలు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని ఊరి అభివృద్ధి తన లక్ష్యం అని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ఊరి ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు,రామప్ప చైర్మన్ ఐలయ్య, గ్రామకమిటీ అధ్యక్షుడు శ్రీను ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కోటి ,యూత్ నాయకులు జాకీర్ ,రాజేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోదేం వీరయ్యను సన్మానించిన రాఘవపట్నం గ్రామస్తులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్యను రావుపట్నం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం గ్రామంలో శ్రీ సడాలమ్మ తల్లి జాతర మొక్కులు చెల్లింపు కార్యక్రమంలో భాగంగా వీరయ్య రాఘవపట్నం గ్రామాన్ని సందర్శించారు. చాలాకాలం తర్వాత వీరయ్య గ్రామానికి రావడం గ్రామస్తులను మర్యాదపూర్వకంగా పేరుపేరునా పలకరించడం గ్రామస్తులు సంతోషానికి గురయ్యారు. సడలమ్మ తల్లి కి ముక్కులు చెల్లించిన అనంతరం ఆలయ సమీపంలోని వీరయ్యను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సడాలమ్మ తల్లి నిర్వహణ జాతర కమిటీ సభ్యులు కంటే వంశీయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

# ఉద్యోగ విరమణ, అభినందన సన్మాన సభ.

ఉపాధ్యాయ విద్యార్థి అనుబంధం విడదీయారానిది: మేనక



**మంగపేట ఫిబ్రవరి27, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని కమలాపురం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బైరెడ్డి రమాదేవి ఎస్జిటి ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్కి నర్సింగరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా స్థానిక ఎంఈఓ ఈ మేనక హాజరై విద్యార్థులకు విద్యను బోధించిన విధానాన్ని ఆమె తోటి ఉపాధ్యాయులతో నడుచుకున్న నడవడం కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు గడ్డి శ్రీనివాస్, టిఆర్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు యాకుబురెడ్డి శ్రీరంగం, మండల టీఎస్ పి ఆర్టియు అధ్యక్షుడు చంద భద్రయ్య తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు రమాదేవికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమాదేవి బంధుమిత్రులు ఉపాధ్యాయులు శాలువలతో పూల బొకేలతో అభినందనలు తెలియజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

మంగపేట ఫిబ్రవరి27, ప్రభాతవార్త.



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు, శుక్రవారం మంగపేట మండలం రామచంద్రుని పేట గ్రామానికి కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఆకుతోట వెంకన్న, పుష్పలత చిన్న కుమారుడు విష్ణు కుమార్, సుప్రియ ల వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఈ కార్యక్రమం లో జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ చోరీ



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 27:** మండల కేంద్రంలోని ఓడవాడ నందుగల శ్రీ అభయఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఆలయం తాళం పగలగొట్టి హుండీని ఎత్తుకొని వెళ్లారు. చోరీకి గురైన హుండీ పగలగొట్టి దుండగులు నగదును తీసుకొని వెళ్లి హుండీ ని సమీప పొలాల్లో వదిలి వెళ్లారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

**ధర్మసాగర్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):**

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మసాగర్‌లోని 60 ఎంఎల్‌డీ, 20 ఎంఎల్‌డీ నీటి శుద్ధీకరణ కేంద్రాలను బల్దియా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరంగల్ మహానగరంతో పాటు హన్మకొండ జిల్లా గ్రామీణ ఆవాసాలకు నీటి సరఫరా విధానం, నిర్వహణ తీరు గురించి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎల్‌ఎండి కరీంనగర్ నుండి 7.9 టీఎంసీల రా వాటర్ అందుబాటులో ఉందని, కనీసం 1 టీఎంసీ నీటి నిల్వలు ఉంటే మూడు నెలల నగర అవసరాలకు సరిపోతాయని అధికారులు తెలిపారు. రిజర్వాయర్‌లోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్, నగర పరిధిలో పునరుద్ధరణ అవకాశాలను పరిశీలించాలని జీడబ్ల్యూఎంసీ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఇరిగేషన్ ఫేజ్3లో



భాగంగా దేవాదుల నుండి ధర్మసాగర్‌కు వచ్చే నీటి సరఫరా పరిస్థితిని కూడా సమీక్షి ంచారు. ఫిల్టర్ బెడ్‌ల సామర్థ్యం, రోజువారీ పంపింగ్, రా వాటర్ శుద్ధీకరణ, నీటి నాణ్యత పరీక్షల విధానం తదితర అంశాలను ల్యాబ్‌లో రికార్డులు పరిశీలిస్తూ సమీక్షి ంచారు. ఈ పర్యటనలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ రామాంజనేయులు, ఎన్‌ఐటీ మాజీ ప్రొఫెసర్ డా. పాండురంగారావు, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల వేగవంతానికి చర్యలు చేపట్టాలి

**ధర్మసాగర్ ఫిబ్రవరి 27( ప్రభాతవార్త )**

: మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ తహసీల్దార్ ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాలను గురించి కలెక్టర్ తహసిల్దార్ సదానందం ను అడిగి తెలుసుకున్నారు. పహాణీ పత్రాలు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ దశల్లో పురోగతిలో ఉన్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్



ఈజీఎస్ పాఠశాలల్లో అభివృద్ధి పనులు తదితర వివరాలను ఎంపీడీవో అనిల్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మండలంలో పురోగతిలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించొద్దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఫిబ్రవరి 27, ప్రభాతవార్త హన్మకొండ టౌన్**

హనుమకొండలోని ప్రభుత్వ కోఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, వసతుల ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదుల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు వార్షిక పరీక్షలు రాస్తుండగా, కలెక్టర్ ప్రత్యక్షంగా హాల్స్‌లోకి వెళ్లి పరిశీలించారు. పరీక్షల ప్రశాంత నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, హాజరైన విద్యార్థుల సంఖ్య, గైర్హాజరు వివరాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ప్రశ్నాపత్రాల భద్రపరిచే గది, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాలు



తెరవడం వంటి ప్రక్రియలను తనిఖీ చేసి, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని డీఐఈఓ, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సుమన్, డిపార్ట్మెంటల్ అధికారి ఆజమ్‌లకు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల ఆరోగ్య అవసరాల కోసం సిద్ధంగా ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి, అవసరమైన సేవలను తక్షణమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి

**ఫిబ్రవరి 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారత జాతీయోద్యమ విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తితో దేశంలో పెరిగిపోతున్న కుల, మత, కార్పొరేట్ పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా నేటి విద్యార్థి, యువత పోరాడాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, వరంగల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని కాకతీయ డిగ్రీ కాలేజీ (కె.డి.సి)లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత జాతీయోద్యమ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ 95 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు, బోయినపల్లి అజయ్ లు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం రావాలని బ్రిటిష్ ముష్కరులకు వ్యతిరేకంగా పోరాడుతూ 1931 ఫిబ్రవరి 27న చంద్రశేఖర్ ఆజాద్ తన అమూల్యమైన ప్రాణాలను దారపోశారని గుర్తు చేశారు. నాడు భారతదేశాన్ని ఒక్క ఈస్ట్ ఇండియా కంపెనీ దోచుకుంటే, నేడు స్వదేశీ పాలకుల



పాలనలో వందలాది మల్టీ నేషనల్ కంపెనీలు ఈ దేశాన్ని దోచుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదుల చేతుల్లో కీలుబొమ్మలా మారి దేశ ప్రయోజనాలను, ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. పాలకులు విద్యారంగంలో సామ్రాజ్యవాద ప్రపంచీకరణ దోపిడి విధానాలు అనుసరించడం వలన ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు విద్య రంగాన్ని వ్యాపారమయంగా మార్చి వేశారని, దీంతో నాణ్యమైన విద్య పేదలకు అందకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో విద్యారంగ అభివృద్ధిని, విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు డి.వినయ్, వివేక్, సాయి, పవన్, కార్తీక్, శేఖర్, రవికాంత్, రవలి, స్నేహ, మోనిక, కరుణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో ముగ్గురికి జైలు శిక్ష,

**యంపేట, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)**

:శాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో ఆరుగురిపై కోర్టు తీర్పు వెలువడినట్లు ఎస్సై జక్కుల పరమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అద్దిచర్ల మహేందర్‌కు రూ.1500 జరిమానాతో 2 రోజుల జైలు శిక్ష, మాసంపల్లి కిషన్ రావు, ఎన్.రెడ్డి రాజిరెడ్డికి తలా రూ.2000 జరిమానాతో 3 రోజుల జైలు శిక్ష విధించబడింది. పరికి రవి, వావిల్లా కొమురయ్య, మార్క రమేష్‌లకు కలిపి రూ.3700 జరిమానా విధించారు. మొత్తం రూ.9700 జరిమానా వసూలైందని, పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని మేజిస్ట్రేట్ హెచ్చరించినట్లు ఎస్సై పేర్కొన్నారు.




# నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

**ఫిబ్రవరి 27, ప్రభాతవార్త,**



హన్మకొండ టౌన్ :28 02 2026 శనివారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగ్నే, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్ పర్తి, కమలాపూర్, మరియు వరంగల్, హనుమకొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వెయ్యేళ్ల చరిత్రకు నూతన శోభ



**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 27**

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ శివారులో ఉన్న అతి ప్రాచీన శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి దేవాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో భక్తులు పునర్నిర్మాణానికి ముందుకొచ్చారు. వెయ్యి సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగిన ఈ దేవాలయం శివపార్వతుల కృపాకటాక్షాలతో ఎన్నో తరాలుగా పూజలు అందుకుంటూ వస్తోంది. శుక్రవారం వేద మంత్రోచ్చారణల మధ్య భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల బృందం ఉప్పునూతల బ్రహ్మచారి, వడ్డేవరం గోపి, వడ్డేవరం బాబు మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ సొసైటీ చైర్మన్ కడారి రఘునాథరావు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బొంపెల్లి రాజు, ఎన్నపురెడ్డి రాజిరెడ్డి, సర్పంచ్ నీరజ శ్రీనివాస్, తాటిపర్తి మోహన్ రావు, తాటిపర్తి కిషన్ రావు, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్ తదితరులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కడారి నవనీతరావు సహకారంతో దేవాలయం చుట్టూ భూమిని కొనుగోలు చేసి పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా కడారి రఘునాథరావు మాట్లాడుతూ, శివపార్వతుల అనుగ్రహం ఉంటే జీవితంలోని అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. దేవాలయ పునర్నిర్మాణం ప్రతి భక్తుని ధర్మబాధ్యత అని, అందరూ విరాళాలతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఉడుత సంగీత, అరిషం బలరాం, దగ్గు సమారావు, గ్రామస్తులు, శివభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

# గుడుంబా విక్రస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

**ఐనవోలు,ప్రభాతవార్త**

మండలంలోని పంతిని గ్రా మంలో గుడుంబా విక్రయిస్తు న్న వ్యక్తి పై కేసు నమోదు చేసి 2 1/2 లీటర్ల గుడుంబాను సీ జ్ చేసినట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ శుక్రవారం తె లిపారు. ఎస్సై తెలిపిన వివ రాల ప్రకారం పంతిని గ్రామం లో గుడుంబా విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేయగా కుక్కల రవి అను వ్యక్తి ఇంటి వద్ద గుడుంబా ను అమ్ముతుండగా అతని వద్ద నుండి 2 1/2 లీటర్ల గుడుంబా ని స్వాదిన పరుచుకొని ఆయనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# వాహనదారులు హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేసుకోవాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వాహన దారులు హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేసుకోవాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం గణపురం పోలీస్ స్టేషన్‌లో చక్రవర్తి హాస్పిటల్ వరంగల్, శ్రీకాంత్ మిత్ర బృందం, జర్నలిస్టుల సంయుక్త ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్మెట్ దరించకుండా వాహన దారులునిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్ని నియమ, నిబంధనలు విధించినా ప్రజలు వాటిని కచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ఉందని అపుడే ప్రమాదాలు నివారించగలమని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తో పాటు హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేయాలని పోలీసులకు సూచించారు. ప్రాణం పోయిన తర్వాత బాధపడినా ఉపయోగం లేదని, ముందస్తు జాగ్రత్తలే ప్రాణాలను కాపాడుతాయని తెలిపారు. వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చునేవారు కూడా విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎక్కడైనా వాహనాలు పట్టుకున్నప్పుడు తన పేరు చెప్పినా విడిచిపెట్టవద్దని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. సింగరేణి, ఎంఆర్, జెన్కో, మెగా తదితర సంస్థల ద్వారా మరిన్ని హెల్మెట్లు పంపిణీ చేయాలని కోరారు. చక్రవర్తి హాస్పిటల్ అధినేత డా తరుణ్ రెడ్డి 200 హెల్మెట్స్ వితరణ చేయాలని కోరగా ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారు. వ్యాపారవేత్తలు హెల్మెట్స్ వితరణ చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జనవరి మాసం మొత్తం రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించడం అత్యంత ముఖ్యమని, ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్ అనే సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఒక వ్యక్తి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం మొత్తం తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. వేగ నియంత్రణ పాటించాలని, చలానా వేస్తారనే భయంతో కాకుండా ప్రాణ భద్రత కోసం హెల్మెట్ ధరించాలన్నారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించని వారికి పెట్రోల్ బంకుల్లో ఇంధనం ఇవ్వకూడదని సూచించారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 6500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించినట్లు తెలిపారు. రహదారి భద్రతను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. జర్నలిస్టులు, ప్రైవేట్ వైద్యులు, శ్రీకాంత్ మిత్ర బృందం ప్రజల ప్రాణ రక్షణ కోసం హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. హెల్మెట్ వల్ల మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం వాహన దారులకు హెల్మెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సందాని, డిపిఆర్ఓ శ్రీనివాస్, డీఎస్పీ సంపత్ కుమార్, స్థానిక సర్పంచ్, జర్నలిస్టులు, చక్రవర్తి హాస్పిటల్ వైద్యులు తరుణ్ రెడ్డి, శ్రీకాంత్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి హెల్మెట్ ధరించి వాహనం నడిపి అవగహన కల్పించారు.

# వరంగల్ వార్త

## వేసవి కాలం దృష్ట్యా తాగునీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు

వర్ధన్నపేట/ఫిబ్రవరి 27 ప్రభాత వార్తా



రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని 11వ డివిజన్‌లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు కౌన్సిలర్ సిలివేరు కుమారస్వామి యాదవ్ ముందస్తు చర్యలు చేపట్టారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి డివిజన్‌లోని పాడైపోయిన నీటి బోర్లను, గేట్ వాల్వ్‌ను పరిశీలించి, చెడిపోయిన బోర్లను వెంటనే బాగు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నీటి వృధా కాకుండా, ప్రతి ఇంటికీ సరైన రీతిలో నీరు అందేలా గేట్ వాల్వ్‌ను సరిచేయాలని అధికారులను కోరారు. వేసవిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా వార్డు ఆఫీసర్, శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు మైస వీరేందర్, వార్డు ఆఫీసర్ రితేష్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఐలయ్య, నాయకులు మాడిశెట్టి లక్ష్మణ్, బండి సంతోష్, బిల్ కలెక్టర్ కుమారస్వామి, వాటర్ మెన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

వర్ధన్నపేట/ఫిబ్రవరి 27 ప్రభాత వార్తా



బోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ బేతి సాంబయ్య అధికారులను, గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆయన ఉప సర్పంచ్, కార్యదర్శితో కలిసి గ్రామంలో పర్యటించి నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించారు. గ్రామంలోని నీటి శుద్ధి కేంద్రాలను పరిశీలించి, ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు శుద్ధి ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామములోని అన్ని కాలనీలకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరుగుతోందని, పైపులైన్లను నిరంతరం పర్యవేక్షి స్తూ ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే సరిచేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. వాటర్ ట్యాంకులను పరిశీలించిన అనంతరం, పాడైన కొన్ని మోటార్లకు సిబ్బందితో మరమ్మత్తులు చేయించి ట్రయిల్ రన్ నిర్వహించారు. అలాగే పలుచోట్ల దెబ్బతిన్న పైపులైన్లకు రిపేర్లు చేయించారు. వేసవిలో ఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా, ప్రతి ఇంటికీ సమృద్ధిగా నీరు అందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని సర్పంచ్ సాంబయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి రామారావు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషంగా ఉంది

**ఎం ఎల్ ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి**

గీసుగొండ ప్రభాతవార్త



గీసుగొండ మండలం గంగాదేవి పల్లి, సింగ్య తండా (దస్రు తండా) గ్రామాలలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్స వం చేశారు. లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.

## వార్డు మెంబర్లు గ్రామాల అభివృద్ధికి కీలక పాత్రను పోషించాలి

**ఎంపీడీవో వి. కృష్ణవేణి**

గీసుగొండ ప్రభాతవార్త.



స్థానిక సంస్థల బలోపేతమే ధ్యేయంగా, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ప్రభుత్వం, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిందని గీసుగొండ ఎంపీడీఓ క్రిష్ణ వేణి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమములో పాల్గొని హాజరైన వార్డు సభ్యులకు ధ్రువీకరణ పత్రాలను అ్నదచేశారు. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ 5 రోజుల శిక్షణలో వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, గ్రామాభివృద్ధిలో వారి పాత్ర, పంచాయతీ రాజ్ చ్నట్ట, అవగాన, గ్రామ సభ నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం పై అధికారులు వీరికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపీ ఓ పాక శ్రీనివాస్ లు, టి ఓ టి లు శ్రీధర్, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 3 వార్డులో నీటి సమస్య ఉండడంతో
# స్వతాగా బోరు వేపిస్తున్న కౌన్సిలర్ వీర రాఘవ రావు

వర్ధన్నపేట/ఫిబ్రవరి 27 ప్రభాత వార్త



వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 3 డివిజన్లో నీటి ఎద్దడిని నివారించడానికి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన ప్రకారం తన స్వంత ఖర్చులతో నూతన బోర్ ను వేయిస్తున్న 3 డివిజన్ కౌన్సిలర్ గుజ్జ వీరరాఘవ రావు, అనంతరం ఆయన మాట్లాడుతా మున్సిపల్ ఎన్నికల్లో 3వ వార్డు ప్రజలకు మాట ఇచ్చాను నా డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అనునిత్యం మీ వెన్నంటే ఉంటానని అదే విధంగా వారి కష్ట సుఖల్లో వారి వెంట ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, 3వ డివిజన్ అధ్యక్షులు కొండేటి సుధాకర్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, 11వ డివిజన్ అధ్యక్షులు మైస వీరేందర్, 3వ డివిజన్ నాయకులు గబ్బేట బాబు, లీదీ. అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారం

**- పార్టీలకు అతీతంగా జనగామను అభివృద్ధి చేద్దాం..**

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ అభివృద్ధి గురించి పార్టీలకు అతీతంగా అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జనగామ మున్సిపల్ కమిషనర్ కె.మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లా మున్సిపల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, వైస్‌చైర్మన్ పర్వతాలు తోపాటు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారోత్సవంతోపాటు బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మున్సిపల్ చైర్‌పర్సన్‌ను శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియచేశారు. అనంతరం కౌన్సిల్ సాధారణ సమావేశంలోఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, వైస్‌చైర్మన్ భూష పర్వతాలును శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు ఉన్నాయని, ఇందులో జనగామ మున్సిపాలిటీ 1956లో ఏర్పడ్డ మున్సిపాలిటీగా ఉన్నాకూడా ఇది ఒక కార్పోరేషన్‌స్థాయికి ఎదగాలి కానీ అలా జరగలేదన్నారు. ఎమ్మెల్యేగా తాను నిధులు తెస్తానని, మీకు ఉన్న పరిచయాలతో మీరు నిధులు తీసుకోని రండి అని, జనగామ అభివృద్ధి గురించి పార్టీలకు అతీతంగా అందరం కలిసి పనిచేద్దాం అని, నిధులకోసం నేను మీతో ఎక్కడకు రమ్మన్నా తప్పనిసరిగా వస్తానని, పోరాటం చేయడానికైనా కూడా నేను మీతో కలిసి ముందుంటానని కౌన్సిలర్లకు సూచించారు.

**- అందరూ సహకారం అందించాలి..: చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్**

మున్సిపల్‌లోని వార్డుల అభివృద్ధికి వార్డుల కౌన్సిలర్లు అందరూ కూడా సహకారం అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతీ వార్డులోని సమస్యలు పరిష్కరించి అభివృద్ధిలో ముందుకు తీసుకవెళ్లేందుకుగాను మార్చి 3వ తేదీనుంచి "మన చైర్‌పర్సన్ మనవార్డు సందర్శన" అనే కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపాలిటీలోని 30వార్డులలో ప్రతీ వార్డును ఆయా వార్డు కౌన్సిలర్, అధికారులతో కలిసి సందర్శించి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ సహకారంతోపాటు మీ అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు.



# జనగామ వార్త

## ఉచిత కంటి పరీక్షలు

జనగామ టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



డీజీ ఆదేశాల మేరకు వరంగల్ సీపీ ఉత్తర్వులతో జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రం లోని సన్‌రైస్ ఆస్పత్రిలో శుక్రవారం ఉచిత కంటి పరీక్షల శిబిరంను విజయవంతంగా నిర్వహించారు. ఆటోడ్రైవర్లను లక్ష్యంగా వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా అవసరమైన వారికి కళ్లాద్దాలు పంపిణీచేశారు. చికిత్స అవసరమైన వారికి సూచనలు అందించినట్లు తెలిపారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతోపాటు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని వారికి సూచించారు. రాత్రి డ్రైవింగ్, దుమ్ము, కాలుష్యం వంటి కారణాల వల్ల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని అందుకోసం క్రమం తప్పకుండా కంటిపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం కళ్లాద్దాలు అవసరమైన ఆటోడ్రైవర్లకు డీసీపీ అందచేశారు. ఈ కార్యక్రమంపట్ల ఆటోడ్రైవర్లు సంతోషం వ్యక్తంచేస్తూ పోలీసుశాఖకు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐలు భరత్, రతీష్, చెన్నకేశవులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన నూతన కమిటీ



దేవరుప్పుల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

శ్రీవాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన కమిటీని గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ చైర్మన్‌గా చెన్నూరి నర్సింగరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా పాముకుట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సుడిగాల మల్లేష్, కోశాధికారిగా దరగాని కృష్ణను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా పంతం సోమన్న, పెద్దిసందీప్, నక్కభాస్కర్, సుడిగాల నరేష్, కాశబోయిన యాకన్న, కాశబోయిన మల్లేష్, భాషపాక ఉప్పలయ్య, ఒంగూరి వెంకన్న, పడమటింటి కుమార్, భాషపాక అశోక్, భాషపాక అభిషేక్, పడకంటి శ్రీకాంత్, పడకంటి నరసింహాచారి, రేషపల్లి శ్రీమాన్, జంపాల నవీన్, ఫైండ్ల సుధాకర్, ఫైండ్ల అంజయ్య, దొంతిక మహేష్, ఎలకపెల్లి బాలయ్య, తోట రవి, ఎడ్ల సోమ నరసయ్య, కాడబోయిన వినోద్‌కుమార్, రేషపల్లి వంశీ, జిట్టే సంపత్, నల్ల రమేష్, నల్ల ఉపేందర్, గుమ్మడవెల్లి శ్రీనివాస్, అజ్మీర విజయ్, జాటోత్ వీరన్న, మూడ రవి, బానోత్ నవీన్, గిట్ల ఉమేష్, ఉత్తెపు రవి, బిట్ల ఉమేష్ నియమించారు.

## గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

కొడకండ్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జడ్పీ సీఈవో సరిత వార్డు సభ్యులను ఉద్దేశించి అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల వార్డ్ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ గ్రామ అభివృద్ధికి పాటు పడేందుకు దోహదం చేస్తుందన్నారు. సర్పంచ్‌లతో సమన్వయం చేసుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధిపథంలో ముందుకు తీసుకపోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షక కిట్స్ గీతకార్మికులు అందరూ వాడాలి





జనగామ టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

కాటమయ్య రక్షక కిట్స్‌ను కల్లుగీత కార్మికులు అందరూ వాడాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం జనగామ పట్టణంలోని వికాస్ ఫార్మసీ కాలేజీలో నియోజకవర్గంలోని గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని 8మండలాలకు చెందిన 417మంది గౌడ్‌లకు కాటమయ్య రక్షణ కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాటమయ్య రక్షఖ కిట్స్‌ను కల్లుగీత కార్మికులు అందరూ వాడాలని, అధికారులు తాటివనం వద్దకు వెళ్లి గౌడకులస్తులకు టెస్టులు చేపట్టి కిట్టులు పంపిణీ చేయాలని కోరారు. అనంతరం ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇబ్రహీంపట్నంలో పంపిణీ కార్యక్రమం ప్రారంభించారని, ఈ కిట్స్ కల్లుగీత కార్మికులు వాడేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని వారిని కోరారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్ఎల్.నరసింహారావు, డీపీవో అనిత, ఏబీసీడీఓ రవీందర్, కేజీకెఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటమల్లయ్య, ఎక్సైజ్‌శాఖ సిబ్బంది, వెనుకబడిన తరగతుల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**- పరీక్షలకు 120మంది విద్యార్థుల గైర్హాజరు**

**- డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి**

జనగామ టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

జనగామ జిల్లావ్యాప్తంగా మూడవరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 16 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ వ్యాప్తంగా మూడవరోజు మొదటి సంవత్సరం జనరల్ 3227మంది విద్యార్థులకు గాను 40మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3187 (98.97శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 1036మంది విద్యార్థుల హాజరుకు గాను 80మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 956 (92.27శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 4263మంది విద్యార్థులకు గాను 120మంది విద్యార్థులు గైర్హాజరు కాగా మొత్తం 4143 (97.18శాతం)మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్ సభ్యులు కె.సునంద నర్మెటలోని పరీక్ష కేంద్రంను, వి.శేఖర్ దేవరుప్పులలోని పరీక్షాకేంద్రాన్ని సందర్శించారన్నారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించినట్లు తెలిపారు. మొదటిసంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.

# మట్టికుండల తయారీపై అవగాహన



జనగామ రూరల్, ప్రభాతవార్త :

జనగామ మండలం చౌడారం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో నేషనల్ గ్రీన్ క్రాప్స్‌లో భాగంగా శుక్రవారం మట్టికుండల తయారీ విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరిగడి గ్రామానికిచెందిన కుండల తయారీదారుడు ఉప్పలయ్యచే విద్యార్థులకు కుండల తయారీల విధానాన్ని ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. కుండల తయారీ విధానంలో ఉన్న శాస్త్రీయతను ఈసందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా స్వయంగా కుండలు తయారు చేయడంలో పాల్గొని సంతోషం వ్యక్తంచేశారు.

# వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తాం

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కారిస్తామని నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మి రామానందఅన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలరు వైస్ చైర్మన్ గంధం నరేందర్, 8వ వార్డు కౌన్సిలరు దొంగల రజిత, 23వ వార్డు కౌన్సిలరు వేల్పుల శ్రీలతలతో కలిసి నేడు శుక్రవారం ఉదయం పర్యటించారు. నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం రామానంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ అనంతరం చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 7వ వార్డు, 8వ వార్డు తోపాటు 23వ వార్డులో పర్యటించి వార్డుల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డుల్లో



పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అసంపూర్తిగా ఉన్నటువంటి మురుగునీటి కాలువలను నిర్మించి వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని, అదేవిధంగా సీసీ రోడ్ల నిర్మాణము చేసి పారిశుధ్య సమస్య లేకుండా నిరంతరము వార్డులో మున్సిపల్ కార్మిక సిబ్బందితో పరిష్కరిస్తామని, ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో పార్టీలకు అతీతంగా వార్డుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మాదాసి రవి, బాణాల ప్రసన్నశ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ఆఫీసర్లు, వార్డు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన కూస. మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఆయన మృతి పట్ల మున్నూరుకాపు సంఘం బాధ్యులు విచారణ వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ వంతు సహాయంగా మృతుని కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు ఎలుగాల రాజుకుమార్, గౌరవ అధ్యక్షులు అరిగెల మల్లయ్య, కార్యదర్శి అరిగెల రాజు, పాలకవర్గ సభ్యులు అరిగెల సోమయ్య, నరం శెట్టి రాజ్ కుమార్, ఎట్ల కుమారస్వామి, ఎలుగాల మల్లయ్య, గజ్జి.రాజు, గజ్జి సదయ్య తదితరులు ఉన్నారు.

# చిన్నారిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**-దళితవిద్యావంతుల వేదిక**

**జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య**

నల్లబెల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



నాగర్ కర్నూలు జిల్లాలో అత్యంత దారుణంగా చిన్నారిని కాలుతో తన్ని హతమార్చిన అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. శుక్రవారం నల్లబెల్లి మండల కేంద్రం సబ్ పోస్ట్ ఆఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్‌కి విజ్ఞాపపత్రం పంపించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని అత్యంత విషాదకరమైన రెండు నెలల చిన్నారిని కాలితో తన్ని హత్య చేసిన అగ్రవర్ణాల పెత్తందారులను గుర్తించి చట్టబద్ధంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని ఆ బాలిక కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఉచితంగా నిర్మించి ఇవ్వాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన సంఘటన సమాజం మొత్తం విషాదంలో ముంచెత్తిందన్నారు. ఇట్టి సంఘటనపై సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని సమగ్ర విచారణ చేపట్టి దోషులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, అగ్రవర్ణాల పెత్తందార్ల వారి యొక్క పెత్తనాన్ని చలాయించుటకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించాలని, రాజ్యాంగంలో పేర్కొన్నటువంటి జీవించే హక్కును కాలరాయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు పరికిరత్నం, కందిక రమేష్ యుగేందర్ శ్రీనివాస్ రత్నాకర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలి




నల్లబెల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ అన్నారు. శుక్రవారం దస్తగిరిపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలోని సమస్యలపై, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి గ్రామస్తులను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి రమేష్, ఎంపిడివో శ్రీనివాస్‌రావు, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎంపివో రవి, ఎంఈవో అనురాధ, ఎంఏవో రజిత, ఎంఈవో అనురాధ, ఎంఏవో రజిత, ఏఈ మధుకర్, డాక్టర్ ఆచార్య, ఏపీఎం సుధాకర్, డాక్టర్ వేణు, ఏఈ భవాని, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, గ్రామ వార్డు సభ్యులు, దస్తగిరి పల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రజతోత్సవ వేడుకలు

నల్లబెల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రంలో గల కారుణ్యజ్యోతి హైస్కూల్ ఇంగ్లీషుమీడియం రజతోత్సవ వేడుకలు(సిల్వర్‌జూబ్లీ) శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఉషామేరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్ది మాట్లాడుతూ నేటి సమాజంలో విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజంలోని స్నేహ సంబంధాలను మెరుగు పరుచుకునే విధంగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన సూచించారు. కష్టపడి ఇష్టంగా చదువుకొని లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ నాడు ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో ఇంగ్లీషు మీడియం పాఠశాలను స్థాపించి నల్లబెల్లి మండల కేంద్రానికి పేరు తీసుకొచ్చిన కారుణ్య జ్యోతి స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ



తాము చదువుకున్న నాటి నుండి నేటి వరకు మా కారుణ్య జ్యోతి పాఠశాల ఉపాధ్యాయుల బోధనలే వెన్నుదన్నుగా నిలిచి నేడు సమాజంలోని ఉన్నత స్థాయిలో రాణించడానికి బాటలు వేశాయని వారు గుర్తు చేసుకున్నారు. అనంతరం 25సంవత్సరాల విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మరియాదాస్, పాఠశాల సిబ్బంది, స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవనంపై నుండి పడి యువకుడికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

భవనం మీద నుండి పడిపోవడంతో ఓ యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాతముగ్దుంపురం గ్రామానికి చెందిన నసుమాస వంశీ అనే యువకుడు హైదరాబాద్‌లో డిగ్రీ చదువుతున్నాడన్నారు. కాగా ఇదే గ్రామంలో తమ బంధువుల పెళ్లి వేడుకలకు వచ్చాడన్నారు. పొద్దంత బంధువులతో ఉన్న యువకుడు రాత్రి పడుకున్నాడన్నారు. క్రింద పడి తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో అతనిని చూసిన స్థానికులు ఆందోళనకు గురయ్యారు. రాత్రి బయటకు వచ్చే



క్రమంలో నే ప్రమాదవశాత్తు భవనంపై నుండి పడిపోయే ఇలా జరిగి ఉండవచ్చని వారు పేర్కొన్నారు. కాగా తీవ్ర గాయాలైన యువకుడిని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కాగా ప్రస్తుతం యువకుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## గురుకులంలో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబాబి మహాత్మగాంధీ గురుకుల పాఠశాలలో శుక్రవారం దుగ్గొండి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా 74 మంది విద్యార్థులకు ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కరబరచాలన్నారు. తడిబట్టలు వేసుకోకుండా పొడిబట్టలు వేసుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ వేసవి కాలంలో బయటికి వెళ్లే ముందు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. బయటికి వెళ్లి ఇంటికి రాగానే చల్లటి పానియాలు తాగవద్దన్నారు. మన చుట్టు




ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండి వేసవిలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.వనమాల, హెచ్ఈవో సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్ వాణిక్య, ఏఎన్ఎం విజయ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటంచలో చైర్మన్, ఈవో కార్యాలయాలు ప్రారంభం

రేగొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మండలంలోని కోటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణంలో ఇటీవల నిర్మించిన నూతన భవనాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంద స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆవరణంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ఈవో , చైర్మన్ కార్యాలయాలను ప్రారంభించారు. కార్యాలయంలో చైర్మన్ నాయినేని సంపత్ రావును, ఈవో మహేష్ ను కుర్చీలలో కూర్చోబెట్టి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని మరో యాదాద్రి లా తీర్చిదిద్దుతానని అన్నారు. ఆలయ కమిటీ, అధికారులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, గ్రామ సర్పంచ్ చావటి మొగిలి, గూడపల్లి సర్పంచ్ కొలుగూరి రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగిటి సుధాకర్, ఆలయ ధర్మకర్తలు ముదతనపల్లి శంకరయ్య, పోలుసని రామారావు, దోబిలి కోటేశ్వర రావు, భాసని శాంత, కనుకుట్ల స్వప్న, తోకల సురేందర్ రెడ్డి, మంద రవీందర్, కాటం సధయ్య, రేగొండ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.




## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



బార్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా!! ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా పలు బార్ అసోసియేషన్స్ ఇచ్చిన పిలుపు మేరకు న్యాయవాదుల ఆత్మ గౌరవం, మరియు సమిష్టి భద్రత, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా "అడ్వోకేట్ ప్రొటెక్షన్ యాక్ట్" వెంటనే చట్ట సభల్లో ప్రవేశ పెట్టాలని, అడ్వోకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ సాధన కోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి సంఘీభావంగా జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టారు. భూపాలపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు స్వచ్ఛందంగా కోర్టు విధులు బహిష్కరించి మద్దతుగా శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ కాంప్లెక్స్ ముందు ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. అలాగే గత కొన్ని సంవత్సరాలనుండి న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండిస్తూ వెంటనే చట్ట సభల్లో న్యాయవాదుల రక్షణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ సూచనల మేరకు భవిష్యత్ కార్యాచరణ కొనసాగుతుందని. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వళబోజు శ్రీనివాస చారీ, జనరల్ సెక్రటరీ వి.శ్రవణ్ రావు, వైస్ ప్రెసిడెంట్ బల్ల మహేందర్, ట్రేజరర్ మంగళపల్లి రాజ్ కుమార్, లేడీ జాయింట్ సెక్రటరీ ప్రియాంక, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఇందారపు శివ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రేగుల రాకేష్, వేషాల రవీందర్, నీలం ప్రశాంత్, లేడీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కనపర్తి కవిత, కందుల సుధరాణి, మరియు సీనియర్ న్యాయవాదులు కూనూరు సురేష్, పంచగిరి బిక్షపతి, పగడాల ఆనంద రావు, బార్ అసోసియేషన్ పలు న్యాయవాదులు పాల్గొన్నారు.!!

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రేగొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు మండలం అబ్బాపురం గ్రామా నికి చెందిన రాస ప్రభాకర్ (48) తన ద్విచక్ర వాహనము పై రేగొండ నుండి ములుగు వైపు వెళ్తున్న గ్రామంలో ములుగు వైపు నుండి రేగొండకు వస్తున్న టీజీ 16 1414 నెంబర్ గల కియో కార్ జగ్గయ్యపేట మూలమలుపు వద్ద ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పరకాల సివిల్ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతునికి కూతురు, కొడుకు ఉన్నారు.

## కమనీయం లక్ష్మీ నరసింహుడి కళ్యాణం

**అశ్వ వాహనంపై ఊరేగిన నరసింహస్వామి**

**ఘనంగా గరుడ ముద్ద వేడుకలుపట్టు వస్త్రాలు**

**సమర్పించిన ఎమ్మెల్యే గండ్ర దంపతులు**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

రేగొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



భక్తులు కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా పేరుగాంచిన లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం శుక్రవారం కన్నుల పండుగ జరిగింది. రేగొండ మండలంలోని కొడవటంచ లో లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పాల్గొన మాసంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం పూజారులు ప్రత్యేక పూజలతో స్వామివారి ధ్వజారోహణం, గరుడముద్దను నిర్వహించారు. గరుడ ముద్ద కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అశ్వవాహనంపై



పురవీధుల గుండా ప్రా జా ం ల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. అశ్వవాహనాన్ని తాకేందుకు భక్తులు పోటీలు పడ్డారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక అలంకరణతో స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకి సేవలో ఆలయ ఆవరణంలోని కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేక అలంకరణతో తీర్చిదిద్దిన మండపంలో స్వామివారి కల్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా జరిపించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్, స్థానిక సర్పంచ్ చావటి మొగిలి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

రేగొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోడేటి మొగిలి కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు, ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మోడం ఉమేష్ గౌడ్ పరామర్శించారు. మొగిలి కుటుంబానికి 2 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మొగిలి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మైస బిక్షపతి, కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, మాడగాని శంకర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు తడక మల్లేష్, గౌడ సంఘం నాయకులు గండి తిరుపతి, మాడగాని సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## ఏరియా లెవెల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశం

భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం స్ట్రక్చర్ కమిటీ సమావేశం ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి తో సింగరేణి యాజమాన్యం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా ఇన్చార్జి జనరల్ మేనేజర్ కవింద్ర హాజరైనారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు షేక్ హుస్సేన్ బొడ్డు అశోక్ హాజరు కాగా వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. దీనికి ఇన్చార్జి జనరల్ మేనేజర్ మాట్లాడుతూ త్వరలోనే ప్రాతినిధ్య సంఘం సంఘం చర్చించిన అంశాలను పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ రవికుమార్, ఏజెంట్ వన్ గ్రూప్ తిరుపతి , ఏరియా రక్షణ అధికారి మాటూరి రవీందర్, డీజీఎం వర్క్ షాప్ రాజారావు, ఇతర ఏరియా ఉన్నత అధికారులు పాల్గొనడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి శ్యాంసుందర్ తెలిపారు.

## కుమ్మెర బాధితులకు న్యాయం చేయాలి

**బీసీ జెఏసి రేగొండ మండలం చైర్మన్ పట్టెం శంకర్ మృతి**

**చెందిన బాలిక ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ**

రేగొండ ఫిబ్రవరి 27



కుమ్మెర బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని బీసీ జేఏసీ మండల చైర్మన్ పట్టెం శంకర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కుమ్మెర ఘటనలో మృతి చెందిన రెండు నెలల పాప ఆత్మకు శాంతి చేకూరాలని మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కుల అహంకారంతో రెండు నెలల పాపను కాలుతో తన్ని హత్య చేసిన బాధితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఆయన కోరారు. బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జెఏసి రేగొండ టౌన్ అధ్యక్షులు ఎంజాల అనిల్, బీసీ జేఏసీ మండల యువజన అధ్యక్షులు కోమరాజు భాస్కర్, ఇన్స్పైర్ యూత్ అధ్యక్షులు మాడగాని నరేష్ గౌడ్, నాయకులు పున్నం సాయి, జలంధర్, విజయ్, జయంత్, సంపత్, తరుణ్, మహేందర్, మహిళలు పాల్గొన్నారు.

# బేతోలులో 11కెవి విద్యుత్ లైన్‌ను మార్చాలి

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామంలోని బీసీ కాలనీలో ఇండ్లపై ఉన్న 11కెవి విద్యుత్ లైన్‌ను మార్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. శుక్రవారం విద్యుత్‌శాఖ ఏఈకి సంబందిత వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతోలు గ్రామంలో ఇండ్లపై విద్యుత్ లైన్ ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, పలుమార్లు విద్యుత్‌శాఖలో సమస్యను వివరించినా ఎలాంటి ఫలితం లేదన్నారు. అదేవిదంగా గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ మొగిలిచెర్ల, జగ్యతండా ఫీడర్ నుండి ప్రస్తుతం గ్రామానికి విద్యుత్ సరఫరా అవుతుందని, రాత్రి సమయంలో రెండు,మూడు గంటలు విద్యుత్‌ను తీసివేస్తున్నారని దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మహబూబాబాద్ టౌన్ నుండి బేతోలు 6వ వార్డుకు విద్యుత్ సరఫరా చేయాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య రాంజి, ఖాదర్‌బాబా, సంతోష్, మదన్, కిషన్, కృష్ణ, జావిద్, సోమ్లు, వెంకన్న, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -గార్ల,బయ్యారం సీఐ రవీందర్

బయ్యారం,పిబ్రవరి27,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గంధంపల్లి సెంటర్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గార్ల,బయ్యారం సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు డిఫెన్సివ్ డ్రైవింగ్, రోడ్డు భద్రతా నియమాలను వివరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు చాలా వరకు అతివేగం, అవగాహన లోపం, నిర్లక్ష్యం వలన జరుగుతున్నాయని వాహనదారులు డ్రైవింగ్ సమయంలో బైక్‌లో అన్ని పార్టులు సరిగా పనిచేస్తున్నాయా లేదా అని చెక్ చేసుకోవాలన్నారు. హాస్పిటల్స్, స్కూల్స్ వద్ద వాహనాలను నెమ్మదిగా నడుపాలన్నారు. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని, సీట్‌బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వకూడదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పంటను డిజిటల్ క్రాప్ట్ ద్వారా నమోదు చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:



రైతులు సాగుచేసే ప్రతి పంటను డిజిటల్ క్రాప్ట్ ద్వారా నమోదు చేయాలని మహబూబాబాద్ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని సంద్రల్ల గూడెంలో జరుగుతున్న డిజిటల్ క్రాప్ట్‌ను మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డితో కలసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పంటల భీమా, ఆహార భద్రత, పంటల వివరాల సేకరణ, ప్రకృతి వైపరిత్యాల వలన పంట నష్టం, పంటల ఉత్పత్తులకు అనుగుణంగా ఎగుమతులు, దిగుమతులు మార్కెటింగ్ దృష్టిలో ఉంచుకొని డిజిటల్ క్రాప్ట్ బుకింగ్ విధానాన్ని కేంద్రప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ డిజిటల్ క్రాప్ బుకింగ్ విధానాన్ని డివిజన్ పరిధిలో అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారిగా గ్రామాల్లో ఉన్న యువ రైతులను వాలంటరీగా ఏర్పాటు చేసుకొని సర్వే నెంబరు వారిగా ప్రతి పంటను పక్కాగా నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎం.రంజిత్‌కుమార్, వాలంటీర్‌లు మహేష్, రవికుమార్, రైతులు వీరేందర్, లాలూ, వీరన్న పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వేతనాలపై రాష్ట్ర విద్యాకమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌పై నిరసన

బయ్యారం,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:



తెలంగాణలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనాలపై ప్రభుత్వానికి రాష్ట్ర విద్యాకమిషన్ ఇచ్చిన రిపోర్టుపై తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ బయ్యారం మండల శాఖ తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. విద్యాకమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ 2026 సుదీర్ఘ రిపోర్టులో మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయనే వ్యాఖ్యానం పూర్తిగా అనుచితమైందని ఇది వాస్తవాలకు విరుద్ధంగా ఉందని టిఎస్‌సిపిఎస్‌ఈయు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోత్ రవీందర్‌నాయక్, దస్తగిరిలు ఖండించారు. ఉపాధ్యాయుల జీతాలను ఎక్కువగా పెర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ప్రయత్నమే అవుతుందన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారే కాదని, భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను నిర్వహిస్తున్నారని, ఉపాధ్యాయులకు పదోన్నతులు, సీనియారిటి ద్వారా కాకుండా పారామీటర్ల ద్వారా అనడం అర్ధరహితమని సర్వీస్ రూల్స్‌కు ఇది పూర్తిగా వ్యతిరేకం అన్నారు. తహశీల్దారు, ప్రిన్సిపాల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తదితర పోస్టులకు అనుభవం వలన ఇచ్చే పదోన్నతులు ఈ మార్పును టిఎస్ సిపిఎస్‌ఈయు బయ్యారం మండలశాఖ వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సుధాకర్, సిపిఎస్ ఉద్యోగులు అరుణదేవి, హత్తిరాం తదితరులు పాల్గొన్నారు.

# తుర్కా కాశా ముస్లిం వర్గానికి టూల్‌కిట్ల పంపిణీ

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ పథకం కింద 2025-26ఆర్థిక సంవత్సరానికి అమల్లోకి తీసుకవచ్చినట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి బి.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. రాళ్ల కత్తిరించే వృత్తిలో నిమగ్నమైన పేద టర్కా కాశా ముస్లిం వర్గానికి చెందిన లబ్ధిదారుల పునరావాసం, జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా ఈ పథకం అమలు చేయబడుతుందని ప్రతి లబ్ధిదారునికి రూ.60వేల చొప్పున రూ.10వేల విలువైన టూల్‌కిట్, రూ.50వేల విలువైన జనరేటర్‌ను వందశాతం సబ్సిడితో ఒకేసారి అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా మైనార్టీ యువత ఆర్థికంగా బలోపేతం కావడానికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ స్కూటర్ల పంపిణీ పథకం అమలులో ఉందన్నారు. ఈ స్కూటర్ యూనిట్ వ్యయం సుమారు 1.50లక్షలు కాగా అందులో 80శాతం సబ్సిడి రూ.1.20లక్షలు ప్రభుత్వం అందిస్తుందని, మిగిలిన 20శాతం లబ్ధిదారుడి వాటాగా ఉంటుందన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు ఉబర్/రాపిడో/ఓలా వంటి సేవా సంస్థలతో అనుసంధానం చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడుతాయని ఈ నెల 20 నుండి మార్చి 1వరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన తుర్కా కాశా ముస్లిం, మైనార్టీ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తెలిపారు.

# కోదండరామ ఫంక్షన్ హాల్లో బోర్‌వెల్ శంకుస్థాపన

## -సర్పంచ్ శాంతికిషన్‌నాయక్

బయ్యారం,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:



బయ్యారం గ్రామపంచాయతీలో శ్రీకోదండరామ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా బోర్‌వెల్‌కు శంకుస్థాపన చేసినట్లు బయ్యారం సర్పంచ్ శాంతికిషన్‌నాయక్ శుక్రవారం తెలిపారు. కోదండరామ ఫంక్షన్‌హాల్ నందు నీటి సమస్యను పరిష్కరించుటకు రామాలయ కమిటీ సూచన మేరకు బోర్‌వెల్ కార్యక్రమం సర్పంచ్ శాంతికిషన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. రామాలయ కమిటీ చైర్మన్ గాదె కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు, వై ఎస్ రెడ్డి, నంబూరి మధు, వెంకటనారాయణ, ఉప సర్పంచ్ ఎనుగుల ఉమ, వార్డు సభ్యురాలు పెద్దినేని శాంత, వెంకటేశ్వరరావు, బానోత్ సునిత, ప్రమోద్‌రెడ్డి, అజయ్, కళింగరెడ్డి, వీరారెడ్డి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, పగడాల శ్రీనివాస్, తాటి జనార్ధన్, నందగిరి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# కాకతీయ నగర్‌లో సైడ్ డ్రైనేజి పనులు ప్రారంభం

## -సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్

బయ్యారం,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కాకతీయ నగర్‌లో జిల్లా పరిషత్ నిధులు ఐదు లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, వార్డు సభ్యురాలు పెద్దినేని శాంత, బానోత్ సునీత, బానోత్ అజయ్, బండెల కళింగరెడ్డి, ముల్కూరి వీరారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, నామ బాబురావు, నందగిరి భద్రయ్య, మండ రేణుక, తాటి జనార్ధన్, పులి మల్లయ్య, ప్రమోద్‌రెడ్డి, చెరుకుపల్లి వెంకన్న, చిన్న బుజ్జి, కంకటి నారాయణ, బీరెడ్డి శ్రీనివాస్, కాసం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సుగుణమ్మ దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బయ్యారం,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:




మండలంలోని ఇర్సులాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ ఏనుగుల రాకేష్ మాతృమూర్తి ఏనుగుల సుగుణమ్మ ఇటీవల మరణించగా శుక్రవారం జరిగిన దశదిన కర్మల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, అంగిరేకుల నాగేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకటపతి, ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ, బానోత్ నాగరాజు, గట్ల గణేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

గార్ల,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గార్ల మేజర్ గ్రామపంచాయతీలో సేవాలాల్ జయంతి శోభాయాత్ర బోగు బండారో సద్భవన్ సభ పోస్టర్‌ను సింగిల్ విండో మాజీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతిహత్తిరాంలు ఆవిష్కరించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు సర్పంచ్ రమేష్, సర్పంచ్ బాబురావు, సర్పంచ్ రాంసింగ్, సర్పంచ్ మోతిలాల్, సిద్దబోయిన వెంకట్రావు, భారతి, ప్రమీల, వీరన్న, రామ్‌సింగ్, వీరభద్రం, అనిత, భారతి, నాయకులు శ్రీను పాల్గొన్నారు.



# విద్యా కమిషన్ వ్యాఖ్యలు బాధాకరం: ఎస్టీయూటీఎస్

తొర్రూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన 'ఏడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ 2026 రిపోర్టులో టీచర్లకు జీతాలు ఎక్కువగా ఉన్నాయి" అనే అంశాన్ని చేర్చడం అత్యంత బాధాకరమని ఎస్టీయూ టీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొరవి సుధాకరాచారి తెలిపారు. శుక్రవారం తొర్రూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు ఉపాధ్యాయుల్లో మనోవేధన కలిగించడంతో పాటు వారి వృత్తి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయనీ అభిప్రాయపడ్డారు. సమాజంలో ఉపాధ్యాయులపై తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందననారు. భారతదేశంలో పలు రాష్ట్రాలతో పాటు వివిధ దేశాల్లో ఉపాధ్యాయ




వేతనాలు తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువగా ఉన్నాయనీ గుర్తు చేశారు. విద్యా కమిషన్ తమ పరిధి దాటి ఈ విధంగా ప్రస్తావించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై సమగ్ర అధ్యాయనం చేసి పాఠశాలల పరిస్థితులు, విద్యా ప్రమాణాల పెంపు, విద్యారంగ పురోగతిపై ప్రభుత్వానికి మంచి నివేధిక అందిస్తారని ఆశించామని, ఉపాధ్యాయుల జీతభత్యాలు, ఉపాధ్యాయ నియామక అర్హతలు, పదోన్నతులు వంటి అంశాలను ప్రతికూలంగా ప్రస్థావించడం దురదృష్టకరమని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో మూడేళ్లుగా పీఆర్సీ, నాలుగు డీఏలు, పెండింగ్ బిల్లుల రాక ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధ్యాయ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేంత వరకు ఎస్టీయూ టీఎస్ పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గన్నోజు ప్రసాద్, శ్రీరాములు, యాకయ్య, శ్రీనివాస్, రమేష్, ఎస్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు ఎంఈఓ జంగా రూపారాణి ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన పద్ధతులపై తమ అనుభవాలను పంచుకున్నారు. డీఈఓగా గౌతమ్, డిప్యూటీ డీఈఓగా మోనిష, ఎంఈఓగా నవ్యశ్రీ, హెడ్మాస్టర్‌గా ఉదిత్, పీడీలుగా రామ్ చరణ్ మరియు చంటి బాధ్యతలు నిర్వహించి అలరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. క్రీడా బహుమతుల కోసం సొంత నిధులు వెచ్చించిన సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ ను పాఠశాల బృందం ప్రత్యేకంగా అభినందించింది. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ రూపారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పదో తరగతి ఫలితాల్లో 100!! ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలో నేర్చుకునే ప్రతి అంశం భవిష్యత్తుకు పునాది అని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమానికి టెంట్, సౌండ్ సిస్టం సహకరించిన అమీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, న్యాయ నిర్ణేతలుగా రాములు, సారంగపాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేసిన మద్దులపల్లి సర్పంచ్

మహాదేవపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత పదిమంది లబ్ధిదారులకు కాపీలు అందజేశారు. లబ్ధిదారుల కృతజ్ఞతలు…లబ్ధిదారులు తమకు ఇళ్లు మంజూరు చేసినందుకు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు మరో అడుగుగా మారింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు, కార్యదర్శి స్వాతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### డీఎస్పీ కృష్ణ కిషోర్

తొర్రూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త




ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని తోరూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్ర వారం కళాశాల ఎన్ఎస్ఎస్, తొర్రూర్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి శాంతి కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డిఎస్పి కృష్ణ కిషోర్ హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు విద్యార్థి రోడ్డు నియమాలు పాటించాలని రోడ్డు ప్రమాదాలు మన నిరక్ష ్యం, అతివేగం, మద్యం సేవించడం వంటి కార్యక్రమాల వలన అదుపుతప్పి వాహనం నడపడం వలన జరుగుతున్నాయని హెల్మెట్ సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రధాన కారణమని వివరిస్తూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో సీఐ గణేష్ ఎస్సై, శివరామకృష్ణ, కళాశాలకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ సునీల్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ జి సుజాత, కృష్ణవేణి, కిరణ్ మై, శారద, విజయ్ రజిత రాధిక వెంకన్న నగేష్ బాబు, సోము దుర్గ భవాని, హిమబిందు రవీందర్, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

### రాజ్‌కుమార్ బొడ్డు

కాటారం, ఫిబ్రవరి ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ ) సభ్యునిగా నూతన నాయకుడి నియామకం పట్ల కాటారం మండల బీఎస్పీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన కార్యవర్గ సభ్యునికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ బొడ్డా మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయం జిల్లాలో పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు మరియు బహుజన సాధికారత అనే బీఎస్పీ మూల సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష ్యంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. పార్టీ నాపై మరియు మా నాయకత్వంపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంటామన్నారు. బహుజనుల రాజ్యాధికారం కోసం, అణగారిన వర్గాల గొంతుకగా బీఎస్పీని నిలబెట్టేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జిల్లావ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదు మరియు సేవా కార్యక్రమాల ద్వారా సంస్థను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతామన్నారు. కాటారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ గెలుపు కోసం ఐక్యంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రమాధాల నివారణకు 'అరైవ్ అలైవ్' : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

నెల్లికుదురు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ప్రమాధ రహిత ప్రయాణంకోసం తెలంగాణ, ఆంద్రప్రదేశ్ రాష్ట్రాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహణ కల్పించడానికి చేపట్టిన ప్రత్యేక రొడ్డు భద్రతా కార్యక్రమని స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేధికలో నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలకు పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిభిరానికి ఎస్సై ముఖ్య అతిధిగా విచ్చేసిన సందర్భంగా, ఆటో డ్రైవర్లు, వాహాన ఛోదకులకు ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ…..వాహాన ఛోదకులు ట్రాఫిక్ నియమాలను తూచతప్పక పాటించాలని, ప్రమాధాలకు మూల కారణమైన డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని, ఓవర్ స్పీడ్‌ను నియంత్రించాలని, ముఖ్యంగా చలికాలంలో జరిగే ప్రమాదాలను ఇలా ప్రమాధానాలను నివారించి, ప్రయాణీకులను సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడం కోసం పోలీసులు ప్రజల రక్షణకోసం చేపట్టిన కార్యక్రమని అవగాహాణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ పద్మ, వివిధ గ్రామాల జిపి పాలకవర్గం సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి Iనుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### 4న స్వామివారి కల్యాణోత్సవం

నరసింహుల పేట ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల ఒకటి నుండి ప్రారంభం కావడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాన అధికారి ఎన్ వెంకట్రావు తెలిపారు శుక్రవారం దేవస్థానం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రహ్మాచారి పురస్కరించుకొని ఒకటిన రాత్రి 8 గంటలకు త్రోలక్కం సేవా కాలం రెండున ఏడు గంటలకు బిందుతీర్థం ప్రబోధిక ప్రబంధ సేవా కాలం ఎనిమిది గంటలకు పరమ వధోత్సవం తీర్థప్రసాదృష్టి మూడో తేదీన 8 గంటల నుండి విశ్వకేనరాదన పుణ్యాహచనం అంకురార్పణ ధ్వజరోహణ నాలుగో తేదీన నాలుగు గంటల నుండి బేరి పూజ దేవత ఆహ్వానం హోమం బలిహరణం రాత్రి 8 గంటలకు స్వామి వారి కళ్యాణం ఐదో తేదీన సాయంత్రం 6 గంటలకు హోమం బలిహరణ కూర వీధి సేవ తీర్థ ప్రసాద గోష్టి ఆరో తేదీన బ్రహ్మోత్సవాలు పూర్తి కావడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు దేవుని కల్యాణ సందర్భంగా దేవస్థానం ఆవరణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు పూర్తి చేయడం జరిగిందని స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మార్క శేఖర్ నందనాచార్యులు రాంబాబు రాములు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో వికసించిన ఆణిముత్యం తాటి కృష్ణవేణి

## జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపికైన గిరిజన యువతీ

**గంగారం ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని మారుమూల ప్రాంతమైన తిరుమలగండి గ్రామానికి చెందిన తాటి కృష్ణవేణి కృషి పట్టుదలతో క్రికెట్ క్రీడలో రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయి బీసీసీఐ నిర్వహించే వన్డే మహిళా టోర్నీలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, హెచ్ సి ఏ జట్టులో జార్ఖండ్ లో నిర్వహించిన రంజి లో పాల్గొని తొలిసారిగా గంగారం మండలానికి వచ్చిన ఆదివాసీ ఆణిముత్యం, తాటి కృష్ణ వేణి ని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గంగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, జాడి వెంకటేశ్వర్లు శాలువాతో సన్మానం చేసి 10,వేల, రూ నగదు అందించారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,కృష్ణవేణికి



కావాల్సిన సహాయ సహకారాలు మంత్రి సీతక్క అద్వర్యం లో అందిస్తామని ఎల్లప్పుడూ మండల ప్రజల అండగా ఉంటారని, ఇదే పట్టుదలతో ఇంటర్నేషనల్ స్థాయిలో పాల్గొనలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం సర్పంచ్ గుంట రామారావు, దుర్గం సమ్మయ్య, సునారి వెంక్కన్న,కంగాల శ్రీను, ఈసం మోహన్ రావు,కునూరి అశోక్,పల్లె సురేష్, ఇస్లావత్ బాలకృష్ణ, మెంతిని సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీల ఆత్మ బంధువు ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ రావు

**కొత్తగూడ ఫిబ్రవరి 27 ప్రభాత వార్త :**

ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ రావు 24 వ వర్ధంతిని శుక్రవారం పురస్కరించుకొవడంతో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘ నాయకులు, ఆదివాసి ఉద్యోగ సంఘాలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మండల కేంద్రంలో బియ్యాల జనార్ధన్ రావు విగ్రహానికి స్థానిక సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆదివాసి నాయకులు మాట్లాడుతూ బియ్యాల జనార్ధన్ రావు 1955 అక్టోబర్ లో కిషన్ రావుఅంజనమ్మ దంపతులకు జన్మించాడు.1983లో కాకతీయ యూనివర్సిటీలో చదువు పూర్తి చేశాడు గిరిజన భూముల పరాయికరణ అనే అంశంపై పరిశోధన చేసి1985 లో పీ హెచ్ డీ పట్టా పొందిన తొలి గిరిజన వ్యక్తి. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పార్ట్ టైం అధ్యాపకుడిగా చేరి ఆ తర్వాత కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రధాన అర్చకుడిగా పనిచేశాడన్నారు.తన జీవితం మొత్తం ఆదివాసుల కోసం వారి సంక్షేమం కోసం పనిచేసి ఆదివాసుల ఆత్మబంధువుగా వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడుకార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్క యాదగిరి,సిద్దబోయిన సంజీవ్ రావు తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు,పూనెం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, మల్లేల సారయ్య ప్రధాన కార్యదర్శి, తుడుం దెబ్బ నాయకులు ఇర్ప రవి కల్తీ వీరాస్వామి (బొట్టు),ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు గుమ్మడి లక్షీ ్మ నారాయణ, డా.వాసం వీరాస్వామి, కల్తీ ఎల్లయ్య, పెనక ప్రభాకర్,బంగారి ఆదిలక్షి ్మ,ప్రజా ప్రతి నిధులు వజ్జ సారయ్య, ఇర్ప రాజేశ్వర్ రావు, గుమ్మడి సమ్మయ్య,సుంకర బోయిన మొగిలి, రూప్ సింగ్,కంగాల నాగేశ్వర్ రావు, సోలం వెంకన్న రంజిత్ ప్రశాంత్ రెడ్డి, నెహ్రు, అశోక్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం దేశ భవిష్యత్తు కు పెట్టుబడి

**: డీ టీ ఫ్ కొత్తగూడ ఫిబ్రవరి 27 ప్రభాత వార్త :**

విద్య కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ లో ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువ అనే వాక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంకు అందించిన ఎడ్యుకేషన్ పాలసీ పర్ తెలంగాణ, 2026 సుదీర్ఘ రిపోర్టులో ఉపాధ్యాయులకు వేతనాలు మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయి అనే వ్యాఖ్యానం పూర్తిగా అనుచితమైనది మరియు వాస్తవాలకు విరుద్ధమైనద అని నేడు ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే వ్యక్తులు, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే బాధ్యత వారి భుజాలపై ఉంటుంది. అలాంటి మహత్తర సేవ చేస్తున్న ఉపాధ్యాయుల జీతాలను ఎక్కువ గా పేర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ప్రయత్నమే అవుతుందన్నారు.జీతాలు అనేవి సాధారణంగా ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం)కు అనుగుణంగా సవరించబడతాయి. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన వ్యయం, గృహ వసతి ఖర్చులు వంటి అంశాలు పెరుగుతున్నప్పుడు ఉద్యోగుల జీవన వ్యయం కూడా పెరుగుతుంది.అందువల్ల జీతాల్లో సవరణలు చేయడం సహజమైన పరిపాలనా ప్రక్రియ.ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల జీతాలను అత్యధికం పేర్కొంటూ రిపోర్ట్ లో పెట్టడం సముచితం కాదు.ఇది వారి వాస్తవ పరిస్థితులను, బాధ్యతలను, అర్హతలను పరిగణనలోకి తీసుకోని వ్యాఖ్యగా భావించవచ్చు.. వారు మార్కెట్ ప్రమాణాలను అని భావించిన పాఠశాలలు చెల్లించాల్సిన భత్యాలు తక్కువ చెల్లిస్తూ చేస్తున్న అన్యాయం గురించి మాట్లాడితే బాగుండేది.ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారే కాదు; భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను నిర్వహిస్తున్నారు. ఉపాద్యాయుల అర్హతలకు సంబంధించిఎన్ సి టీ ఈ అనేది భారత ప్రభుత్వం స్థాపించిన జాతీయ స్థాయి విద్యా శిక్షణ సంస్థ సూచించిన విధంగా ప్రస్తుతం ఉన్న ఉపాద్యాయులు కలిగి ఉన్నారు.తదుపరి నియామకం కూడా వాటి ఆధారంగానే జరగాలని డిమాండ్ చేశారు.

# ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ప్రతి రైతు తాము సాగు చేస్తున్న పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేసుకోవాలని మహబూబాబాద్ ఎడిఏ శ్రీనివాసరావు కోరారు. ఫార్మా రిజిస్ట్రేషన్, పంటల నమోదుపై రైతులకు అవగాహన కలిగించేందుకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టా పుస్తకాలు, అటవీ హక్కు పత్రాలు కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అదే విధంగా పంటల నమోదు కొరకు వ్యవసాయశాఖ శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా డిజిటల్ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వేను వేగంగా పూర్తి చేసేందుకు వలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే వారికి దీనిపై శిక్షణ కూడా ఇచ్చినట్లు తెలిపారు. గాజులగట్టు గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. పంటల నమోదు వివరాలను ఫోటోలతో సహా ప్రభుత్వ యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందని, దీని ద్వారా పంటల సాగుపై ప్రభుత్వానికి ఖచ్చితమైన సమాచారం అందడమే కాకుండా రైతులకు సకాలంలో పథకాలు కూడా అందుతాయన్నారు. మండలంలోని రైతులు తమ పంట భూములకు సంబంధించిన వివరాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్, ఏఇఓలు పాల్గొన్నారు.



# ప్రీ ప్రైమరీ బోధనోపకరణాల అందజేత

**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని లక్ష్మీపురం ప్రాథమి ఒకోన్నత పాఠశాల, అయె ాధ్యాపురం ప్రాథమిక పాఠ శాలలకు ప్రీప్రైమరీ తరగతులకు సంబంధించిన బోధనోపకరణాలను శుక్రవారం ఎమ్మార్సీ ఆధ్వర్యంలో అందజేసారు. ఈ రెండు పాఠశాలలు ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణకు ఎంపిక కాగా జిల్లా విద్యాశాఖ నుండి సరఫరా చేసిన బోధనోపకరణాలను ఆయా పాఠశాలలకు అందజేసారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎమ్యీఓ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించనున్న ప్రీప్రైమరీ పాఠశాలలను ఆయా గ్రామాల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఫరూఖ్, షాహిన్ సుల్తానా, సావిత్రి, సర్పంచ్ శిరీషనరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంసిపిఐయు కేంద్రకమిటీ సభ్యుడుగా పానుగంటి

**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ఎంసిపిఐయు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా గూడూరుకు చెందిన పానుగంటి నర్సయ్య నియామకమయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23, 24 తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రంలోని జోద్‌పూర్‌లో జరిగిన ఎంసిపిఐయు, ఎంసిపిఐ పార్టీల విలీన కలయిక సందర్భంగా నిర్వహించిన ఎంసిపిఐయు జాతీయ కన్వేన్షన్ సభలో తనను కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకొని ప్రకటించారని తెలిపారు. గత 46 సంవత్సరాలుగా తాను సిపిఎం, ఎంసిపిఐ, ఎంసిపిఐయు పార్టీలలో మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలలో కార్యదర్శిగా పదవులు నిర్వహించి ప్రజా సంఘాలు, పార్టీల పక్షాన ప్రజలవైపు నిలబడి వారి సమస్యలపై అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. జాతీయ స్థాయిలో తనకు పదవి లభించడానికి సహకరించిన పార్టీ పెద్దలకు, అన్ని వర్గాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలి



**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

అవసరమైన రోడ్డు భద్రతను పాటించి గమ్యస్థానాలకు సురక్షి తంగా చేరుకోవాలని గూడూరు సీఐ సూర్యప్రకాష్ కోరారు. అర యు అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా వాహనాలపై ప్రయాణించే వారికి పలు సూచనలు చేయడం జరుగుతున్నదన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అదేవిధంగా కార్లు, జీపులు నడిపేవారు సీటు బెల్టులు ధరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అధిక వేగం పనికిరాదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఈ అవగాహన సమావేశంలో ఎస్సై గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆదివాసుల ను అంతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**కొత్తగూడ ఫిబ్రవరి 27 ప్రభాత వార్త**

: తెలంగాణ రాష్ట్రము లోని ఆదివాసీలను, మోసం చేస్తూ వారి ఇళవేలుపుల ధర్మ కర్తల కమిటీలో, దోపిడీ గిర్జనేతరుల ను నియమించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇష్టా రీతిన ఆదివాసుల పట్ల చులకన భావం తో వ్యవహారం చేయడం సిగ్గు చేటని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ విమర్శలు చేస్తుందని రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు ఆగబోయిన రవి అన్నారు. ఏ దేవుడి దగ్గర ట్రస్ట్ లో ఆదివాసీ లకు అవకాశం కల్పించని ప్రభుత్వం ఆదివాసుల దేవుళ్లను రాజకీయ పదవులుగా పరిగనింణించడం బాధాకరమణి ఇందుకు కారకులైన వాళ్లు ఎన్నో రకాల ఇబ్బంది కి గురి కాక తప్పదని హెచ్చరిస్తుందన్నారు.

# బాలబాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ ఏర్పాటు చెయ్యాలి

**. కేసముద్రం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త..**

...పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టల్స్ నిర్మాణం చేపట్టాలని డిఎస్ఏ ఆధ్వర్యంలో ఏంఎల్ఏ మురళి నాయక్ కి వినతిపత్రం అందచేత... కేసముద్రం మండల కేంద్రంలో ..బిసి పోస్ట్ మెట్రిక్ బాల బాలికల హాస్టల్స్ ను ఏర్పాటు చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ హబ్ గా నిర్మాణం అవుతున్న కేసముద్రం పట్టణ కేంద్రంలో బాల బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ నిర్మాణం చేపట్టడం వలన పేద మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక భారం అడ్డు రాకుండా ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందనీ, అలాగే విద్యార్థుల డ్రాప్ అవుట్స్ సంఖ్య కూడా తగ్గుతుందని వరన్నారు. విద్యార్థుల అవసరాలను దృష్య హాస్టల్స్ నిర్మాణం వెంటనే చేపట్టాలని వారు ఎమ్మెల్యే మురళి నాయక్ ని కోరారు. పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన ఈసం నాగమ్మకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన ఆర్థికసహాయం చెక్కును శుక్రవారం అందజేసినట్లు సర్పంచ్ దారావత్ రాజు తెలిపారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా రూ.1.40 లక్షల ఆర్థికసహాయం మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభ, నాగన్న, పుల్లారెడ్డి, రాములు, సారయ్య పాల్గొన్నారు.

# వరంగల్ కేంద్రంగా రుద్రమ వి.౦। రాకెట్ లాంచ్

## కుడా సహకారంతో ఏటిడిఆర్ఎల్ ఆధ్వర్యంలో వినూత్న ప్రయోగం

## నేడు భద్రకాళి సాక్షిగా నింగిలోకి

**వరంగల్ సిటి ఫిబ్రవరి27 ప్రభాతవార్త**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎడ్యుకేషనల్ మోడల్ రాకెట్ ప్రయోగానికి ఓరుగల్లు వేదిక అయ్యింది. వరంగల్ నగరంలోని భద్రకాళి చెరువులో రుద్రమ వి.0.1 అనే మోడల్ రాకెట్ ప్రయోగం జరుగబోతోంది. ఈ తరహా ప్రయోగం రాష్ట్రంలో ఇదే మొదటి సారి కావడం గమనార్హం. వరంగల్ కు చెందిన యువ శాస్త్రవేత్త ఏటిడిఆర్ఎల్ వ్యవస్థాపకుడు, ఇస్రో రిజిస్టర్డ్ స్పేస్ ట్యూటర్డ్ శశాంక్ భూపతి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5గంటలకు ఈ మోడల్ రాకెట్ ప్రయోగం జరుగబోతోంది. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా) సహకారంతో ఏటిడిఆర్ఎల్, ఎన్ ఐ టీ వరంగల్ ఆధ్వర్యంలో ఖిఎక్స్ ప్లోరా 2026ఖి పేరిట ఈ మోడల్ రాకెట్ లాంచ్ చేయబోతున్నారు. భద్రకాళి బండ్ వద్ద రాకెట్



కు కావాల్సిన పూర్తి ఏర్పాట్లు చేశారు. కాగా ఖిఎక్స్ ప్లోరా 2026ఖి పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఈ నెల 18 నుంచి 27 వరకు ఔత్సహికులకు టెలిస్కోప్ ల ద్వారా గ్రహాలను విక్షి ంచే అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. రాణి రుద్రమదేవి వీరత్వానికి ప్రతీకగా నేడు ఆమె పేరు తో రుద్రమ వి.01 రాకెట్ గా నిర్వాహకులు నామకరణం చేశారు. ఇస్రో రిజిస్టర్డ్ స్పేస్ ట్యూటర్డ్ శశాంక్ భూపతి ఆలోచనలను కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్ పాయ్ దృష్టికి తీసుకెళ్ళడంతో ఈ ప్రయోగానికి అంకురార్పణ జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రయోగానికి అవసరమైన నిధులను ఖికుడాఖి వెచ్చిస్తుండటం గమనార్హం. కాళోజి కళా క్షేత్రంలో నేడు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 4:30 గంటల వరకు సమావేశం నిర్వహించనున్నారు. దీనిపై పలువురు శాస్త్రవే త్తలు ప్రసంగించనున్నారు. అనంతరం సాయంత్రం 5:30గంటలకు భద్రకాళి బండ్ నుంచి రాకెట్ లాంచ్ చేయనున్నారు. 4అడుగుల పొడవు, తేలికపాటి(దాదాపు 500గ్రాములు) బరువు ఉంటుందని తెలుస్తోంది. భూమి నుంచి సుమారు 3వేల అడుగుల వరకు నింగిలోకి దూసుకెళ్లి, ప్యారాచూట్ సహాయంతో సురక్షి తంగా తిరిగి దిగుతుంది. స్పేస్ ఎడ్యుకేషన్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం, భవిష్యత్ లో ఆసక్తి పెరిగేలా చేయడమే ఖిరుద్రమ వీ. 01ఖి రాకెట్ ప్రయోగం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రసన్నోత్సవం

## పాల్గొన్న పెద్దంపేట సర్పంచ్ లావణ్య రాజేష్

**మహాదేవపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

గ్రామీణ పిల్లల అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. శుక్రవారం పెద్దంపేట అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా జరిగిన అన్నప్రసన్న కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామ పిల్లల ఆరోగ్యకరమైన పోషకాహారం, భవిష్యత్తు సమృద్ధికి మొదటి అడుగుగా అంగన్వాడీ కేంద్రం నిర్వహించింది. కార్యక్రమానికి ముందుగా అంగన్వాడీ టీచర్, సిబ్బంది, గ్రామస్తులు,



తల్లిదండ్రులు అందరూ సమావేశమైనారు. సర్పంచ్ లావణ్య రాజేష్ చేతుల్లోనే మొదటి బిడ్డకు అన్నప్రసన్నం చేసి, అందరికీ ఆశీస్సులు తెలిపారు. పిల్లలు మన గ్రామం భవిష్యత్తు అని వారి పోషణ, విద్యలో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా మా పంచాయతీలో పిల్లల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడుతున్నాం అని అన్నారు. గ్రామంలోని చిన్నారులకు అన్నప్రసన్నం చేయబడింది. కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు, గ్రామ పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, సామాజిక బాధ్యతను మరింత పెంచిందని స్థానికులు చెబుతున్నారు. పెద్దంపేట పంచాయతీలో ఇటీవల జరుగుతున్న అంగన్వాడీ అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక పాలకుల ప్రయత్నాలకు చిహ్నం అని, సర్పంచ్ లావణ్య రాజేష్ నాయకత్వంలో గ్రామ పిల్లలు, మహిళల అభ్యుదయానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టానున్నట్లు తెలిపారు.

# పుష్కర ఘాట్ల ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

## గోదావరి తీర ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త**

ములుగు జిల్లా ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో గోదావరి నది పుష్కర ఘాట్ల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం చుంచుపల్లి, మల్లూరు, పోదుమూరు,



రామన్నగూడెం, ముళ్ళకట్ట ప్రాంతాల్లోని పుష్కర ఘాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జూలైలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ల నిర్మాణం, మరమ్మత్తులు మరియు భక్తులకు అవసరమైన సౌకర్యాలపై సమగ్ర ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళికలు రూపొందిం చాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఘాట్ వద్ద త్రాగునీరు, విద్యుత్ లైటింగ్, మరుగుదొడ్లు, రవాణా మార్గాలు, పార్కింగ్ స్థలాలు, వైద్య శిబిరాలు వంటి సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. పుష్కరాల సమయంలో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్, తహసీల్దార్ రవీందర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.







# నూతన కలెక్టర్‌ను కలసిన గెజిటెడ్ ఆఫీసర్స్ ప్రతినిధులు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ స్నేహశబరీస్‌ను శుక్రవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ డైరీని కలెక్టర్‌కు అందజేశారు. జిల్లాలో పరిపాలనా వ్యవహారాల్లో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమని, ప్రభుత్వ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు తమ పూర్తి సహకారం ఉంటుందని ప్రతినిధులు తెలిపారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ విధానాలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొప్పు ప్రసాద్, కోశాధికారి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్, గణేష్, సంయుక్త కార్యదర్శి నరేష్, సోమ్ల, అసోసియేషన్ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల సాధనపై విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రతిభను విశ్లేషించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా గణితం, సైన్స్, ఇంగ్లీషు వంటి ప్రధాన సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో రోజువారీ పరీక్షలు, వారాంత మోడల్ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలి పారు. పరీక్షలు అంటే భయం కలగకుండా, ఆత్మవిశ్వాసంతో నిర్భయంగా వ్రాసేలా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ధైర్యం నింపాలని సూచించారు. తల్లిదండ్రులతో సమన్వయం పెంచి విద్యార్థుల హాజరు, అభ్యసన పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాను ఉత్తమ ఫలితాల సాధనలో ముందంజలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్లు రోడ్డు భద్రత నియ మాలు పాటించాలి

ఐనవోలు,ప్రభాతవా




రోడ్డు భద్రత నియ మాలు తప్పక పాటించాలని ఐనవోలు ఎస్సై పస్తం శ్రీని వాస్ సూచించారు.వరంగల్ కమిషనరేట్ సిపి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల ని వారణే ప్రధాన లక్ష్యంగా చేప ట్టిన అరైవ్ ఆలైవ్ కార్యక్రమం లో భాగంగా యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్ గా గుర్తించిన పున్నేలు గ్రామ శి వారులో ఏకశిలా స్కూల్ వద్ద శుక్రవా రం ఐనవోలు పోలీసుల ఆధ్వ ర్యంలో ఎస్ బి ఆప్టికల్స్ డాక్టర్ సుమన్ సహకారంతో హెవీ వెహికల్స్ నడుపుతున్న డ్రైవర్లకు నేత్ర పరీక్షలు నిర్వ హించారు.అనంతరం సదరు డ్రైవర్లకు ఉచితంగా అద్దాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడారు డ్రైవర్ల భద్రతే ప్రజల భద్ర తని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహ నాలు నడుపుతూ రోడ్డు ప్ర మాదాల నివారణకు కృషి చేయాలన్నారు.ప్రతి వాహనా దారుడు సామాజిక బాధ్యగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు.దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిరక్ష్యం చేయకుండా నిరం తరం పరీక్షలు చేయించుకో వాలని సూచించారు.స్పష్టమై న చూపు లేకపోవడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమ వుతుందని తెలిపారు.దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసట వస్తే వాహనాన్ని పక్కకు నిలిపి విశ్రాంతి తీసు కోవాలన్నారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తదిత రులు ఉన్నారు.

## తెలంగాణ జాగృతి పార్టీలో చేరిన 124 మంది

ధర్మసాగర్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):



ధర్మసాగర్ మండలానికి చెందిన 124 మంది యువకులు శుక్రవారం తెలంగాణ జాగృతి పార్టీలో చేరారు. గ్రామ యువ నాయకుడు బొడ్డు ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో వారు హైదరాబాదులోని నివాసంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో సభ్యత్వం స్వీకరించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత యువకులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యకర్తలే పార్టీకి పునాది అని, కష్టపడి పనిచేస్తే పార్టీలో మంచి అవకాశాలు దక్కుతాయని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా టీజేపీ యువ నాయకుడు బొడ్డు ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తామని, యువతతో కలిసి తెలంగాణ జాగృతి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలుక ప్రశాంత్, మాచర్ల కుమార్, బొడ్డు భరత్, నక్క శ్రీను, బొడ్డు రఘు ప్రసాద్, చిలుక వినోద్, చిలుక కిషోర్, నక్క కరుణాకర్, బొడ్డు చంటి, గొర్రె ప్రశాంత్, జిలుగుల ప్రశాంత్, కొట్టే అనిల్, కొలిపాక అశోక్, తూముల అఖిల్, మారపాక దేవేందర్, బొడ్డు కౌశిక్, బొడ్డు కిరణ్ కుమార్, చిలుక చైన్ దేవ్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ కలెక్టరేట్ లో ఆర్టీసీ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

ఫిబ్రవరి 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ప్రజా రవాణాలో భాగంగా గ్రేటర్ వరంగల్ నగరానికి ప్రభుత్వం వంద ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసిందని, బస్సుల నిర్వహణ కోసం ప్రతిపాదిత స్థలాన్ని త్వరగా అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఆర్టీసీ, రెవెన్యూ శాఖల అధికారులతో ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ కోసం మడికొండలో ప్రతిపాదిత స్థలం, నిర్వహణ అంశాలకు సంబంధించిన వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన వంద ఎలక్ట్రిక్ బస్సులు గ్రేటర్ వరంగల్ పరిధిలో నడుస్తాయన్నారు. మడికొండలో ప్రతిపాదిత ఐదెకరాల స్థలాన్ని ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా హనుమకొండ చౌరస్తా బస్ బే అభివృద్ధి చేయడంపై ఆర్టీసీ, కుడా అధికారులతో ఈ సందర్భంగా చర్చించారు. కాజీపేటలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ వరంగల్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మహిళా త్యాగమూర్తుల జీవిత చరిత్రను అధ్యయనం చేయాలి

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 27(ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి , ఎల్కతుర్తి మండలాలలో ఆనాటి మహిళా త్యాగమూర్తుల జీవిత చరిత్రపై మహిళలకు వ్యాసరచన పోటీలు జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాటి మహిళా త్యాగమూర్తుల జీవిత చరిత్రలను నేటితరం అధ్యయనం చేయాలన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళలు చైతన్యవంతమై పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ రోజున బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్డి దేగల సారయ్య, నాయకులు చెప్యాల ప్రకాష్, గాండ్ల పద్మ, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, ఉప్పుల కుమారస్వామి, కుమారస్వామి, వేముల జగదీష్, ఓగే శేఖర్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## అగ్రకుల దాడిలో మరణించిన చిన్నారికి ఘన నివాళి

ధర్మసాగర్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో అగ్రకుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన రెండేళ్ల చిన్నారి మోనిక మృతికి సంతాపంగా శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న దారుణ ఘటనలో కుల దురహంకార దాడికి బలైన చిన్నారి మృతిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రజక సంఘం ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది.రజక సంఘం యువ నాయకుడు గాజ శ్యాంసుందర్ నేతృత్వంలో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి చిన్నారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, నిరపరాధ చిన్నారి ప్రాణం తీసిన బాధ్యులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రజక కుల పెద్దమనిషి కొలిపాక రాజయ్య మాట్లాడుతూ, కుల దురహంకారం సమాజానికి మచ్చ అని, చిన్నారి మోనికకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజ సదానందం, కొలిపాక లవన్, జాలిగపు శ్రీను, రాజేష్, కన్న రాకేష్, నరేష్ బీసీ నాయకులు ఆవుల రాజు నరేష్ తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు.ర్యాలీలో పాల్గొన్నవారు చిన్నారి మోనికకు న్యాయం చేయాలి దోషులను కఠినంగా శిక్షించాలి అంటూ నినాదాలు చేశారు. చివరగా రెండు నిమిషాల మౌనం పాటించి చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## వేలేరు మండలంలో నాబార్డ్ ఆధ్వర్యంలో గ్రామ దుకాణం ప్రారంభం



ధర్మసాగర్/వేలేరు ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):

వేలేరు మండల కేంద్రంలో నా బార్డ్ డిస్టిక్ రూరల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (డిఆర్డిఏ) మరియు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ దుకాణాన్ని నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేలేరు సర్పంచ్ బిల్లా యాదగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాబార్డ్ డీడీఎం మాట్లాడుతూ మహిళలు స్వయంగా తయారు చేసిన హస్తకళలు, చేనేత బ్యాగులు, తయారీ దుస్తులు వంటి గ్రామీణ ఉత్పత్తులను గ్రామ దుకాణాల ద్వారా విక్రయించుకునే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇది ఆర్థికంగా ఉపయోగపడుతుందని చెప్పారు.వేలేరు సర్పంచ్ గ్రామంలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలను మరింత ప్రోత్సహించాలని, అలాగే నాబార్డ్ సహాయంతో అభివృద్ధి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ డీపీఎం రాజేంద్రప్రసాద్, కత్తి సంపత్ (కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు), ఏపీఎం అనిత, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు రేణుక, ఉప సర్పంచ్ శ్రీకర్, వార్డు సభ్యులు సునీల్, ప్రశాంత్, చైతన్య మరియు మహిళా సంఘం నాయకులు రాణి, రాజమ్మ, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఏక మొత్తం లో చెల్లించాలి.

ఫిబ్రవరి 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

శుక్రవారం హనుమకొండ లోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని పి.ఆర్.టి.యు.భవన్లో ..రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ బకాయిల సాధన సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ.మహబూబ్అలీ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగినది . ఈ కార్యవర్గ సమావేశంను ఉద్దేశించి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీదర్ల ధర్మేంద్ర మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లింపులలో రిటైర్డ్ ఉద్యోగులకు కేవలం 10 శాతం వరకే పెన్షనర్లకు ఇస్తున్నారని ఈ విధంగా చెల్లిస్తే ఇంకా 3 నుండి 4 సంవత్సరాలు పడుతుంది. ఇప్పటి వరకే రిటైర్డ్ ఉద్యోగులు బకాయిల రాక మానసిక వేదనతో అనేక మంది అసువులు బాసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలు చెల్లించి ఉద్యోగుల ప్రాణాలను కాపాడండి అని డిమాండ్ చేశారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కందుకూరి దేవదాసు, ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్ లు మాట్లాడుతూ మార్చి 2024 నుండి జనవరి 2026 వరకు 20 వేల మంది రిటైర్డ్ అయినారు. రిటైర్డ్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు ఏకమొత్తం లో వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయి 23 నెలలు గడిచినా రిటైర్మెంట్ బకాయిలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రిటైర్మెంట్ బకాయిలు రాకపోవడంతో పెన్షనర్లు మానసిక వేదనకు గురి అయి, ఆరోగ్యం క్షీణించి అనారోగ్యం పాలై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ, కొంతమంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ లక్షలాది రూపాయలు చెల్లించలేని స్థితిలో డబ్బులు లేక రిటైర్మెంట్ డబ్బులు కొరకు ఎదురు చూస్తూ రిటైర్మెంట్ బకాయిలు రాకముందే వాటిని కళ్ళ చూడక ముందే, అప్పులు చెల్లించలేక బ్యాంకు ఈఎంఐ లు కట్టలేక, పిల్లల పెళ్లిళ్లు చేయలేక, మానసిక శోభకు గురి అయి అనారోగ్యంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 72 మంది ఉద్యోగులు చనిపోయినా గాని ముఖ్యమంత్రి కనికరించకపోవడం ఏమాత్రం పెన్షనర్ల పట్ల దయా, కనికరం లేకుండా ఉండడం దారుణమని ఇప్పటికైనా రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయంగా రావలసిన జిపిఎఫ్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవు ఎన్ క్యాష్ మెంట్, పి.ఆర్.సి.2020 ఏరియర్స్, సరెండర్ లీవులు తదితర పెండింగ్ బకాయిలు అన్నింటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి గఫార్ మాట్లాడుతూ రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని గత 6 నెలల నుండి వివిధ రకాల పోరాటాలు చేస్తూ ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ, రిటైర్మెంట్ బకాయిలు చెల్లించక పోవడం దారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేకిరి దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు ఇ. ఇంద్రసేనారెడ్డి, పి.సంజీవరెడ్డి, టి.రఘువీర్, డి.విశ్వనాథం బి. సారయ్య, శ్యామ్ పి. సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.